


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 18-04-2021 VIJAYABHANU DAILY ⁎ VISAKHAPATNAM సంపుటి : 44 సంచిక : 186 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్‌కు

## ముఖ్యమంత్రి వైఎస్ జగన్ లేఖ



తాడేపల్లి : ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్‌కు ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం లేఖ రాశారు.

వంశధార నదిపై నేరడి బ్యారేజ్ నిర్మాణంలో ఒడిశా ప్రభుత్వం సహకారం కోరుతూ ముఖ్యమంత్రి ఈ లేఖ రాశారు. నేరడి బ్యారేజీ నిర్మాణ విషయంలో ఒడిశాతో సంప్రదింపు లకు తాము సిద్ధమని లేఖలో పేర్కొన్నారు. దీనికి సంబంధించి చర్చించేందుకు ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్ సహాయం కోరారు. నేరడి బ్యారేజ్ నిర్మాణంతో ఒడిశా రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు. దీనివల్ల ఏపీలోని శ్రీకాకుళం జిల్లా రైతులకు, ఒడిశాలోని గణపతి జిల్లా రైతులకు ఉపయుక్తంగా ఉంటుం దని లేఖలో తెలిపారు. సముద్రం లోకి వృథాగా పోయే 80 టీఎమ్‌సీల నీటిని నేరడి బ్యారేజ్ నిర్మాణం ద్వారా వినియోగంలోకి తీసుకు రావచ్చన్నారు.

### ఏకాంతంగా ఒంటిమిట్ట

## బ్రహ్మోత్సవాలు

ఒంటిమిట్ట: ఆంధ్రప్రదేశ్‌లో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కడప జిల్లా ఒంటిమిట్టలోని కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల నిర్వహణపై నెలకొన్న సందిగ్ధత ఎట్టకేలకు తొలగిపోయింది. ఈనెల 21వ తేదీ నుంచి ఒంటిమిట్టలో శ్రీరామనవమి ఉత్సవాలు జరగాల్సి ఉంది. కొవిడ్ వ్యాప్తి దృష్ట్యా కేంద్ర పురావస్తుశాఖ ఆదేశాల మేరకు ఒంటిమిట్ట ఆలయాన్ని మే 15వ తేదీ వరకు మూసివేయనున్నట్లు అధికారులు ఇప్పటికే ప్రకటించారు. ఈ నేపథ్యంలో బ్రహ్మోత్సవాలను ఏకాంతంగా నిర్వహించనున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం(తితిదే) ప్రకటించింది. ఈ మేరకు బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను ఆపాలని అధికారులను ఆదేశించింది. ఏటా ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.

### లాంఛనప్రాయంగానే

## కుంభమేళా



దిల్లీ: దేశంలో కరోనా రెండో దశ విజృంభణ ఉద్ధృతంగా ఉన్న సమయంలో హరిద్వార్‌లో కుంభమేళా నిర్వహించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దీనిపై స్పందిం చారు. ప్రస్తుత మహమ్మారి కఠిన పరిస్థితుల్లో కుంభమేళాను ప్రతీకాత్మకంగానే జరపాలంటూ సాధువులను కోరారు.

కుంభమేళాలో పాల్గొన్న సాధువుల్లో అనేక మందికి కొవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయిన విషయం తెలిసిందే. దీంతో ప్రధాని మోదీ ఇవాళ... జునా అఖాడాహెడ్ స్వామి అవధేశానంద్ గిరితో ఫోన్లో మాట్లాడారు. ఈ విషయాన్ని మోదీ ట్విటర్ ద్వారా వెల్లడించారు. సాధువుల ఆరోగ్యంపై ఆరా తీసిన ప్రధాని.. వారికి ప్రభుత్వం అన్ని విధాలా వైద్యసాయం అందిస్తుందని హామీ ఇచ్చారు. కుంభమేళాను కుదించేలా చూడాలని మోదీ ఆయనను కోరారు.

“రెండు షాహీ స్నాన్(రాజ స్నానాలు) పూర్తయ్యాయి కనుక ఇప్పుడున్న కరోనా సంకట పరిస్థితుల్లో కుంభమేళాను ప్రతీకాత్మకంగా (భక్తులెవరూ లేకుండా కేవలం లాంఛనప్రాయం గా కొనసాగించడం) జరపాలని స్వామి అవధేశానంద్ గిరిని ప్రార్థించాను. ఈ నిర్ణయం మహమ్మారిపై పోరాటానికి మరింత బలాన్ని చేకూరుస్తుంది”అని మోదీ ట్వీటర్‌లో పేర్కొన్నారు.

ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌లో జరుగుతున్న కుంభమేళాలో నిత్యం లక్షల మంది భక్తులు పాల్గొంటున్నారు. ఇటీవల ఏప్రిల్ 12, 14 రోజుల్లో జరిగిన షాహీ స్నాన్‌లలో అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని గంగానదిలో పవిత్ర స్నానాలు ఆచరించారు. అయితే దేశంలో కరోనా ఉగ్రరూపం దాల్చిన నేపథ్యంలో కుంభమేళాను కొనసాగించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు

తరువాయి 2లో..

## ‘నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా’

### ఏపీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



తిరుపతి : తెదేపా నేతలు దొంగ ఓటర్లను పురమాయించి.. వైకాపా దొంగ ఓట్లు వేయిస్తోందని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ఏపీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆరోపించారు. తిరుపతిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... తెదేపా అనుకూల మీడియా పోలింగ్ బూత్‌లకు వెళ్లి ఓటర్లను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఓటర్లను మీడియా ఇబ్బంది పెట్టడంపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్టు చెప్పారు.

“నారా లోకేశ్ నన్ను వీరప్పన్‌గా ట్వీట్ చేశారు. రాజకీయ లబ్ధికోసం ఏదంటే అది మాట్లాడితే ఉపేక్షించం. కిరణ్ కుమార్‌రెడ్డితో కలిసి తెదేపా వాళ్లే ఎర్రచందనం స్మగ్లింగ్ చేశారు. నన్ను స్మగ్లర్‌గా నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా. తెదేపా తీరు చాలా అభ్యంతరకరం. తిరుపతి ఉప ఎన్నికలో వైకాపాను ఎదుర్కోలేక ముందుగా ప్రణాళిక రచించి దారుణాలు చేస్తున్నారు.

తెదేపాకే ప్రజాబలం ఉందా? వైకాపాకి ప్రజా బలం లేదా ఫలితాల రోజు తెలుస్తుంది.. ఎవరికి ప్రజాబలం ఉందో.

తరువాయి 2లో..

## తెదేపాది అనవసర రాద్ధాంతం

### రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి



అమరావతి: తిరుపతి లోక్‌సభ ఉపఎన్నిక ప్రశాంతంగా జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి తెలిపారు. వైకాపా అధికారంలోకి వచ్చాక జరిగే తొలి ఉప ఎన్నిక అని.. గతంతో పోలిస్తే ఇంత ప్రశాంతంగా ఎప్పుడూ ఉప ఎన్నికలు జరగలేదన్నారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేస్తున్నారని, ప్రజాస్వామ్యంలో ఇలాగే ఉండాలని తమ ప్రభుత్వం నిరూపిస్తోం దని చెప్పారు. తాడేపల్లిలోని వైకాపా కేంద్ర కార్యాలయంలో సజ్జల మీడియాతో మాట్లాడారు. తిరుపతిలో దొంగ ఓట్లు వేస్తున్నారంటూ తెదేపా నేతలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెదేపా అధినేత చంద్రబాబు కుట్రపూరితంగా వ్యవహరిస్తూ ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. శ్రీవారి దర్శనానికి బస్సుల్లో వస్తే, దానిపై కూడా గలాటా చేస్తారా?అని నిలదీశారు. రెండు రోజుల క్రితం నుంచే ఈ తరహా ఆరోపణలు తమపై చేస్తోందని, దీనికి తగిన రంగాన్ని తెదేపా ముందే సిద్ధం చేసుకున్నట్టు కనిపిస్తోందని సజ్జల ఆరోపించారు.

వైకాపా ఓడిపోతుందని.. మెజారిటీ తగ్గుతుందనే భయం తమకేమీ లేదని సజ్జల స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికలు, పంచాయతీ ఎన్నికల

తరువాయి 2లో..


## ముగిసిన తిరుపతి ఉప ఎన్నిక...

తిరుపతి లోక్‌సభ ఉపఎన్నిక పోలింగ్ ముగిసింది. క్యూలైన్‌లో ఉన్నవారికి ఓటు వేసే అవకాశం కల్పించారు. సాయంత్రం 5 గంటల వరకు 55% పోలింగ్ నమోదైంది. మే 2న కౌంటింగ్ ప్రక్రియ జరగనుంది.

తిరుపతి పార్లమెంట్ ఉపఎన్నికకు పోలింగ్ కొనసాగుతోంది. సాయంత్రం 5 గంటల వరకు 54.99% పోలింగ్ నమోదైంది. నియోజకవర్గాల వారీగా చూసుకుంటే..

- **సర్వేపల్లి నియోజకవర్గంలో 57.91% పోలింగ్**
- **గూడూరు నియోజకవర్గంలో 51.82% పోలింగ్**
  **సూళ్లూరుపేట నియోజకవర్గంలో 60.11% పోలింగ్**
- **వెంకటగిరి నియోజకవర్గంలో 55.88% పోలింగ్**
- **తిరుపతి నియోజకవర్గంలో 45.84% పోలింగ్**
- **శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 57% పోలింగ్**
  **సత్యవేడు నియోజకవర్గంలో 58.45% పోలింగ్**

## 24 గంటల్లో 2,332 మంది డిశ్చార్జి



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో కరోనా వైరస్ సెకండ్ వేవ్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో 35,907 మందికి పరీక్షలు చేయగా వారిలో 7,224 మందికి కోవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ జరిగింది. శుక్రవారం రోజు 15 మంది కరోనాతో మృతి చెందారు. మొత్తం కరోనా కేసుల సంఖ్య 9,55,455కు చేరింది. ఇప్పటి వరకు 7,388 మంది ప్రాణాలు కోల్పోయారు. కొత్తగా 2,332 మంది కోలుకున్నారు.

దీంతో ఇప్పటి వరకు 9,07,598 మంది డిశ్చార్జి అయ్యారు. ప్రస్తుతం 40469 యాక్టివ్ కేసులున్నాయి.




### ప్రముఖ హాస్యనటుడు

## వివేక్ కన్నుమూత



చెన్నై : కోలీవుడ్ ప్రముఖ హాస్యనటుడు వివేక్(59) కన్నుమూశారు. శుక్రవారం మధ్యాహ్నం తీవ్ర గుండెపోటుతో చెన్నైలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో వివేక్ చేరిన విషయం తెలిసిందే. చికిత్స పొందుతూ ఈ తెల్లవారుజామున 4.30 గంటలకు ఆయన తుదిశ్వాస విడిచారు. వివేక్ ఆకస్మిక మరణంతో తమిళ చిత్రపరిశ్రమలో తీవ్ర దిగ్భ్రాంతి నెలకొంది.

వివేక్ మృతిపట్ల పలువురు సినీ ప్రముఖులు సంతాపం ప్రకటించారు. ప్రముఖ దర్శకుడు కె.బాలచందర్ వెండితెరకు పరిచయం చేసిన నటుల్లో వివేక్ ఒకరు. బాలచందర్ దర్శకత్వం వహించిన ‘మనదిల్ ఉరుది వేండం’

తరువాయి 2లో..

### తిరుపతి ఉపఎన్నికపై

## సీఈసీకి చంద్రబాబు లేఖ



అమరావతి: తిరుపతి లోక్‌సభ ఉప ఎన్నికలో భాగంగా తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో జరిగిన పోలింగ్‌ను రద్దు చేసి, కేంద్ర బలగాలతో తిరిగి నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని తెలుగుదేశం అధినేత చంద్రబాబు కోరారు. ఈ మేరకు కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ)కి ఆయన లేఖ రాశారు. తిరుపతి పార్లమెంట్ పరిధిలో జరిగిన అక్రమాలపై తగు చర్యలు తీసుకోకుంటే ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసినట్లే అవుతుందని లేఖలో పేర్కొన్నారు.

తిరుపతి ఉపఎన్నికలో స్థానికేతరులు వేల కొద్దీ దొంగ ఓట్లు వేశారని.. వారిని అరికట్టడంలో పోలీసులు, అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు.

తిరుపతిలో తిష్టవేసి ఎన్నికల అక్రమాలకు పాల్పడుతున్న స్థానికేతరుడైన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై చర్యలు తీసుకోవాలన్నారు. దొంగ ఓట్లు వేస్తున్న వారిని పట్టించిన తెదేపా శ్రేణులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిని తక్షణమే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. అక్రమాలకు సంబంధించిన వీడియో, ఫొటో ఆధారాలను తన లేఖతో పాటు జతచేశారు.

# మినీ కంటైన్మెంటు జోన్లు ఏర్పాటు

## నగర కమిషనం శివప్రసాద్

శ్రీకాకుళం : శ్రీకాకుళం నగరంలో కోవిడ్ కేసులపై అప్రమత్తంగా ఉన్నామని నగర పాలక సంస్థ కమీషనర్ కె.శివప్రసాద్ తెలిపారు. నగరంలో కేసులు పెరుగుతున్నాయని, ప్రజలు అందరూ జాగ్రత్తలు పాటించాలని ఆయన కోరారు. నగరంలో వస్తున్న కేసుల దృష్ట్యా మిని కంటైన్మెంటు జోన్లను ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. నగరంలో ఇప్పటి వరకు ఐదు వందల వరకు కంటైన్మెంటు జోన్లను ఏర్పాటు చేసామని చెప్పారు. కేసులు ఉన్న గృహాల వరకు పరిమితం చేస్తూ కంటైన్మెంటు జోన్లను పెడుతున్నామని పేర్కొన్నారు. రెండవ విడత కోవిడ్ లో 982 కేసులు నమోదు అయ్యాయని అందులో ప్రస్తుతం 827 క్రియాశీలక కేసులు ఉన్నాయని వివరించారు. 580 మంది హోమ్ ఐసోలేషన్ లో ఉండగా, 118 మంది ఆసుపత్రుల్లో ఉన్నారని, 129 మంది కోవిడ్ కేర్ సెంటర్ లో ఉన్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తం కావాలని కోరుతూ మాస్కు ధారణ పట్ల, భౌతిక దూరం పట్ల నిర్లక్ష్యం వద్దని సూచించారు. తరచూ చేతులను సబ్బుతోగాని, శానిటైజర్ తోగాని శుభ్రపరచుకోవాలని కోరారు. జనం రద్దీగా ఉండే ప్రాంతాలకు వెళ్ళకుండా నియంత్రణ చేసుకోవాలని సూచించారు. నగరంలో దాదాపు అన్ని ప్రాంతాల్లో కేసులు వస్తున్నాయని దీనిని ప్రజలు గుర్తించి తమ ఆరోగ్యం, తమ కుటుంబ ఆరోగ్యం రీత్యా బాధ్యతగా ఉండాలని కోరారు. కోవిడ్ లక్షణాలు కనిపించిన వెంటనే పరీక్షలు చేసుకుని తగు జాగ్రత్తలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. గత ఏడాది నుండి ఇప్పటి వరకు నగరంలో మొత్తంగా 7,624 కేసులు నమోదు అయ్యాయని ఆయన పేర్కొన్నారు. కేసుల తీవ్రత దృష్ట్యా అవసరం ఉంటేనే బయటకు రావాలని లేదంటే ఇంటి వద్దనే సురక్షితంగా ఉండాలని ఆయన కోరారు. పెద్ద వయస్సు వారికి, చిన్న వయస్సు వారికి, దీర్ఘకాలిక వ్యాధులతో ఉన్న వారికి కరోనా సోకడం వలన ముప్పు ఎక్కువగా ఉంటుందని గ్రహించాలని ఆయన సూచించారు. అప్రతమత్తతే ముద్దని, ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణ చర్యలు చేపట్టాలని కోరారు.

# బ్యాంకు ఖాతాదారులు మాస్కులు ధరించాలి

శ్రీకాకుళం : కోవిద్ కేసులు పెరుగుతున్న దృష్ట్యా బ్యాంకు ఖాతాదారులు విధిగా మాస్కులు ధరించి బ్యాంకులకు రావాలని భారతీయ స్టేట్ బ్యాంకు విశాఖపట్నం రీజియన్ డిప్యూటి జనరల్ మేనేజర్ కె.రంగరాజన్ విజ్ఞప్తి చేసారు. ఈ మేరకు శని వారం ఒక ప్రకటన జారీ చేస్తూ గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని బ్యాంకులకు వచ్చే వినియోగదారులు అందరూ విధి మాస్క్ లు ధరించాలని, చేతులను తరచూ శు భ్రపరచుకోవాలని కోరారు. ఎస్.బి.ఐ అన్ని శాఖలలో శానిటైజర్లను ఏర్పాటు చేసామని, బ్యాంకులోకి ప్రవేశించే ముందు చేతులను శానిటైజర్ తో శుభ్రపరచుకోవాలని కోరారు. కోవిడ్ సోకకుండా మనకు మనమే రక్షణగా ఉండాలని, మన రక్షణ ఎదుటి వారిని కూడా రక్షిస్తుందని గ్రహించాలని ఆయన కోరారు. మాస్కు ధరించుటకు సంకోచించవద్దని, ప్రతి ఒక్కరూ మాస్కు ధరించి త్వరగా కరోనాను నిర్మూలించి మాస్కులేని ప్రపంచంలోకి అడుగుపెడదామని ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు ప్రాంతీయ మేనేజర్ తపోదన్ దెహారీకి పలు సూచనలు జారీ చేసినట్లు ఆయన ఆ ప్రకటనలో వివరించారు.

మొదటి పేజీ తరువాయి

## 'నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా'

తిరుపతి యాత్రా స్థలం కావడంతో ప్రైవేటు బస్సులు వస్తాయి. ఆ బస్సులు వైకాపావిగా చిత్రీకరించడం దారుణం. ఇప్పటికైనా చంద్రబాబు ప్రజాస్వామ్యం గురించి తెలుసుకుని మసలుకుంటే ఎన్నికల్లో కొనసాగుతారు. లేదంటే ఇవే చంద్రబాబుకు చివరి ఎన్నికలు" అని పెద్దిరెడ్డి అన్నారు.

పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పీఎల్ఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో మీడియా సమావేశం నిర్వహిస్తుండగా తెదేపా తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహ యాదవ్ .. కన్వెన్షన్ సెంటర్ బయట నిరసన చేపట్టారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు నరసింహయాదవ్‌తో పాటు తెదేపా నేతలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## తెదేపాది అనవసర రాద్ధాంతం

సమయంలోనూ చంద్రబాబు ఇదే తరహా ఆరోపణలు చేశారన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఆయా పార్టీల పోలింగ్ ఏజెంట్లు ఏం చేస్తున్నారో తెదేపా, భాజపా చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యయుతంగా జరుగుతున్న ఎన్నికలను తెదేపా కించపరుస్తోందని మండిపడ్డారు. బయట నుంచి బస్సుల్లో ఓటర్లను తరలించి దొంగ ఓట్లు వేయించుకోవాల్సిన అవసరం వైకాపాకు పట్టలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 80 శాతం మంది ఓటర్లు ముఖ్యమంత్రి జగన్ వైపే ఉన్నారన్నారు. పదిసార్లు తిరుపతిలో ఉపఎన్నిక పెట్టినా వైకాపా గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రీపోలింగ్‌కు అనుమతి ఇస్తే కేంద్ర ఎన్నికల సంఘం తనకు తానే అవమానించుకున్నట్లు అవుతుందని సజ్జల వ్యాఖ్యానించారు.

## ప్రముఖ హాస్యనటుడు వివేక్ కన్నుమూత

అనే చిత్రంతో వివేక్ నటుడిగా తెరంగేట్రం చేశారు. అనంతరం ఆయన హాస్యనటుడిగా దాదాపు 300లకు పైగా చిత్రాల్లో నటించారు. కోలీవుడ్‌కు చెందిన స్టార్ హీరోలు రజనీకాంత్, సూర్య, అజిత్ చిత్రాల్లో వివేక్ హాస్యనటుడిగా మెప్పించారు. 'శివాజీ', 'సింగం', 'సింగం-2', 'విశ్వాసం' చిత్రాలతో వివేక్ తెలుగువారికి కూడా సుపరిచితులయ్యారు.

## లాంఛనంగానే కుంభమేళా

కుంభమేళాలో పాల్గొన్న అనేక మంది భక్తులతో పాటు పలు అఖాడాలకు చెందిన సాధువులు కూడా కరోనా బారినపడ్డారు. దీంతో కొన్ని అఖాడాలు స్వచ్ఛందంగా హరిద్వార్‌ను వీడేందుకు సిద్ధమయ్యాయి.

కొవిడ్ ఉద్ధృతి నేపథ్యంలో కుంభమేళాను ముగిస్తున్నట్లు నిరంజని అఖాడా ప్రకటించింది. అయితే దీనిపై మిగతా అఖాడాలకు చెందిన సాధువులు అభ్యంతరం వ్యక్తం చేయడం గమనార్హం. సాధారణంగా మూడు నుంచి నాలుగు నెలల పాటు కుంభమేళా జరగాల్సి ఉండగా.. కొవిడ్ కారణంగా ఈ ఏడాది దీన్ని కుదించి ఏప్రిల్ 1 నుంచి 30 వరకు నిర్వహించాలని నిర్ణయించారు.

# జర్నలిస్ట్ అక్రిడేషన్ల మంజూరుకు కృషి చేయండి

**మంత్రి ని కోరిన జాప్ యూనియన్ నాయకులు యలమంచిలి వేణు,యమ్.అప్పలరాజు, మురళి,శివ తదితరులు**



నర్సీపట్నం : జర్నలిస్టుల అక్రిడేషన్లు మంజూరుకు కృషి చేయాలని మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావుని జాప్ యూనియన్ సభ్యులు కోరారు.దీంతో ఆయన విలేకరులకు హామీ ఇచ్చారు. నర్సీపట్నంలో వలంటీర్లకు పురస్కారాలు అందించే కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రి శ్రీనివాసరావుకు, జాప్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎలమంచిలి వేణు ఆధ్వర్యంలో..జాప్ యూనియన్ ఎలక్ట్రానిక్ మీడియా గౌరవ అధ్యక్షులు యమ్ అప్పలరాజు,ప్రెస్ క్లబ్ సభ్యులు కలిసి వినతి పత్రం సమర్పించారు. రెండు సంవత్సరాలుగా జర్నలిస్టులు అక్రిడిటేషన్ లేక ఇబ్బం దులు పడుతున్నారని, దీనివల్ల ప్రభుత్వ రాయితీలు గాని, సంక్షేమ కార్యక్రమాలు గాని జరగడం లేదని మంత్రికి వివరించారు. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ళు మంజూరు చేయాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందిస్తూ జర్నలిస్టు సమస్యల పట్ల జగన్ ప్రభుత్వం ఎప్పుడు సానుకూలంగానే ఉంటుందన్నారు. ఈ అంశం ముఖ్యమంత్రి పరిశీలనలో ఉందని, తాను కూడా ఈ సమస్య పై ముఖ్యమంత్రితో చర్చించి అక్రిడేషన్ మంజూరుకు కృషి చేస్తానని జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ( జాప్ ) సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పి.మురళీధర్, లంక శివకుమార్, జక్కు స్వామినాయుడు, కె.తాతాజీ మరియు ప్రెస్ క్లబ్ జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

## కోవిడ్ నోడల్ అధికారుల నియామకం

శ్రీకాకుళం : జిల్లాలో కోవిడ్ నియంత్రణకు జిల్లా యంత్రాంగం మరో మారు అప్రమత్తమైంది. ఇందులో భాగంగా తొలి దశలో చేపట్టిన ధీటైన విధానాలు పకడ్బందీగా చేపట్టుటకు సమాయత్తమైంది. విభాగాల వారీగా నోడల్ అధికారులను నియమించడం జరిగింది. జిల్లా కలెక్టర్ జె నివాస్ ఈ మేరకు శనివారం ఉత్తర్వులను విడుదల చేశారు. కోవిడ్ హాస్పిటల్ మేనేజ్మెంట్ నోడల్ అధికారిగా జాయింట్ కలెక్టర్ సుమిత్ కుమార్ ను,నమూనాల సేకరణ విభాగానికి నోడల్ అధికారిగా జిల్లా అటవీ అధికారి సందీప్ కృపాకర్, ల్యాబ్ టెస్టింగ్ నోడల్ అధికారిగా ఐటీడీఏ పీవో సిహెచ్ శ్రీధర్, కాంటాక్ట్ ట్రేసింగ్ నోడల్ అధికారిగా జిల్లా ఉపాధి కల్పనాధికారి జి.శ్రీనివాసరావు, కంటైన్మెంట్ మేనేజ్మెంట్ నోడల్ అధికారిగా అదనపు డీఎంహెచ్ ఓ డా.బి.జగన్నాథరావు, హోమ్ క్వారంటైన్ నోడల్ అధికారిగా పట్టణ కుటుంబ సంక్షేమ విభాగం వైద్యాధికారి డాక్టర్ జె.కృష్ణమోహన్, ట్రయేజింగ్ నోడల్ అధికారిగా జిల్లా శిక్షణ కేంద్రం పి ఓ డాక్టర్ రవి కుమార్, హోమ్ ఐసోలేషన్ నోడల్ అధికారిగా ఐసిడిఎస్ పిడి జి.జయదేవి, కోవిడ్ కేర్ సెంటర్ నోడల్ అధికారిగా ఎస్డీసీ కె.సీతారామమూర్తి, ఆసుపత్రులలో హెల్ప్ డెస్క్ నోడల్ అధికారిగా ఎస్డిసి బి.శాంతిని, ఆక్సిజన్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి గా ఆసరా జాయింట్ కలెక్టర్ ఆర్.శ్రీరాములు నాయుడు, మెడిసిన్ మేనేజ్మెంట్ నోడల్ అధికారిగా డ్రగ్ కంట్రోల్ ఎడి సిహెచ్.నాగ కిరణ్ కుమార్ ను, మెడికల్ ఎసెన్షియల్ మేనేజ్మెంట్ నోడల్ అధికారిగా డిప్యూటీ కలెక్టర్ పి.శేషశైలజను, 104 డిస్ట్రిక్ట్ కాల్ సెంటర్ నోడల్ అధికారిగా సిపిఓ ఎం.మోహన్ రావును, అంబులెన్స్ మేనేజ్మెంట్ (108) నోడల్ అధికారిగా జిల్లా పరిషత్ సీఈవో బి.లక్ష్మీపతిని, డెడ్ బాడీ మేనేజ్మెంట్ నోడల్ అధికారిగా ఆర్డిఓ ఐ.కిషోర్ ను, మేన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ అధికారిగా జిల్లా నీటి యాజమాన్య సంస్థ పిడి హెచ్.కూర్మా రావును నియమించారు.

కాంట్రాక్ట్ ట్రెసింగ్, ట్రయేజింగ్, ఆస్పత్రి మేనేజ్మెంట్, కోవిడ్ కేంద్రాల నిర్వహణ, హోమ్ క్వారంటైన్, హోమ్ ఐసోలేషన్ తదితర విభాగాల్లో ఎప్పటికప్పుడు పటిష్టంగా చూడాలని తద్వారా కోవిడ్ నియంత్రణకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# వాలంటీర్స్ కు సత్కారం



భీమునిపట్నం : ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా వాలంటీర్స్ చేస్తున్న సేవలను గుర్తించి సేవ వజ్ర, సేవ రత్న ,సేవ మిత్ర అవార్డులను అందజేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి అవంతి శ్రీనివాస్ రావు ఆదేశాలు మేరకు 2 వ వార్డు చిల్ల పేట సచివాలయంలో 2వ వార్డు వైసిపి నాయుకురాలు శిల్లా సరళ రాణి కరుణాకర్ రెడ్డి గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో సత్కారం చేసారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిల్ల భాస్కర్ రెడ్డి , వెంకటేష్ ,సరగడ శివాంజనేయా రెడ్డి,మునకాల ఆదినారాయణ, చిల్ల గణేష్ రెడ్డి ,సి పి రెడ్డి ,జీరు చంద్ర రెడ్డి , చిల్ల సూర్య నరసయ్య రెడ్డి , తదితర నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు,

# కోవిడ్ కట్టడికి జిల్లా యంత్రాంగం సమాయాత్తం



శ్రీకాకుళం : జిల్లాలో కోవిడ్ కేసులు రోజు రోజుకు పెరుగుతున్న దృష్ట్యా కట్టడి చేయుటకు జిల్లా యంత్రాంగం సమాయాత్త చర్యలు చేపడుతోంది. ప్రజలు అందరూ విధిగా మాస్కు ధరించడం, భౌతిక దూరం పాటించడం, తరచూ చేతులను సబ్బుతోగాని, శానిటైజర్ తోగాని శుభ్రపరచుకోవడం చేయాలని అవగాహన కల్పిస్తున్న సంగతి విధితమే. వీటితోపాటు రైతు బజారు, కూరగాయల మార్కెట్ ను గతంలో చేసిన విధంగా విశాల ప్రదేశాలకు తరలించే యోచన చేస్తున్నారు. సినిమా థియేటర్లు, దేవదాయ శాఖ, మత పెద్దలు, వ్యాపార తదితర వర్గాలతో సమావేశాలు నిర్వహించుటకు ప్రణాళికలు తయారు చేస్తున్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో శుక్ర వారం సమీక్ష జరిగింది. ఇప్పటికే ఫీవర్ సర్వేను ముమ్మరం చేయడమే కాకుండా వాలంటీర్ల నుండి ప్రతి రోజు నివేదిక విధిగా అందాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందని వార్డు, గ్రామ సచివాలయ విభాగం జాయింట్ కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు తెలిపారు. కోవిడ్ లక్షణాలు కలిగిన వారిని గుర్తించి వారి స్థితి ఆధారంగా హోమ్ ఐసోలేషన్, కోవిడ్ కేర్ కేంద్రం, ఆసుపత్రిలో చేర్పించే ట్రయేజ్ విధానాన్ని అమలు చేయుటకు నిర్ణయించినట్లు తెలిపారు. హోమ్ ఐసోలేషన్ లో ఉన్నవారికి మెడికల్ కిట్లను సరఫరా చేయడంతోపాటు ఎ.ఎన్.ఎమ్ తరచూ వెళ్ళి పరిశీలించాలని ఆయన పేర్కొన్నారు. కోవిడ్ లక్షణాలో ఉన్న వ్యక్తుల ఆక్సిజన్ స్థాయిని పరిశీలించాలని ఆయన సూచించారు. 104 కాల్ సెంటర్ నుండి వచ్చిన సమాచారం మేరకు తక్షణం స్పందించాలని శ్రీనివాసులు తెలిపారు. 24 గంటల్లో నమూనాలు సేకరించాలని ఆదేశించారు. నమూనాలు తీసే కేంద్రాలు, ప్రదేశాల వివరాలు ముందుగా అందజేయాలని తద్వారా ప్రజలు అచ్చటకు వెళ్ళి పరీక్షలు నిర్వహించుకోగలరని ఆయన చెప్పారు. కంటైన్మెంటు జోన్ల విధానం పక్కాగా అమలు చేయాలని సూచించారు. శ్రీకాకుళం, రాజాం, పాలకొండ తదితర మునిసిపాలిటి ప్రాంతాల్లో కేసులు ఎక్కువగా వస్తున్నాయని అచ్చట కమీషనర్లు మరింత పకడ్బందీగా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేసారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో ఎక్కువ ఫీజులు వసూలు చేస్తే వారిపై చర్యలు ఉంటాయని దీనిపై దృష్టి సారించాలని అన్నారు.

జాయింట్ కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ అంబులెన్సు ట్రాకింగ్ విధానం పక్కాగా ఉండాలన్నారు. మండలాల వారీగా, డ్రైవర్ల వారీగా వివరాలు సిద్ధంగా ఉంచాలని ఆయన ఆదేశించారు. దాదాపు అన్ని ప్రైవేటు ఆసుపత్రుల్లో కోవిడ్ సేవలు ప్రారంభించుటకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మార్కెటింగు శాఖ సహాయ సంచాలకులతో సమన్వయం చేసుకుంటూ మార్కెట్ లను విశాలమైన ప్రదేశాలకు తరలించే ఏర్పాటు చేయాలని నగర పాలక సంస్థ కమీషనర్ ను ఆదేశించారు.

శ్రీకాకుళం నగర పాలక సంస్థ కమీషనర్ కె.శివప్రసాద్ మాట్లాడుతూ నగరంలో దాదాపు 684 ఏక్టివ్ కేసులు ఉండగా 4 వందలకు పైగా కంటైన్మెంటు జోన్ బోర్డులు ఏర్పాటు చేసామన్నారు.

ఈ సమావేశంలో పోలీసు సూపరింటెండెంట్ అమిత్ బర్దార్, ఐటిడిఏ పిఓ సిహెచ్.శ్రీధర్, జాయింట్ కలెక్టర్ ఆర్.శ్రీరాములు నాయుడు, జిల్లా పరిషత్ సిఇఓ బి.లక్ష్మీపతి, నగర పాలక సంస్థ కమీషనర్ కె.శివప్రసాద్, డిఎంహెచ్ఓ డా.కె.సి.చంద్ర నాయక్, అదనపు డిఎంహెచ్ఓ డా.బి.జగన్నాథ రావు, డీసీహెచ్ఎస్ డా.బి.సూర్యారావు, కోవిడ్ సూపరింటెండెంట్ డా.హేమంత్, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఇ టి.శ్రీనివాసరావు, ఎస్డిసి సీతారామ మూర్తి, జిల్లా ఉపాధి కల్పన అధికారి జి.శ్రీనివాసరావు, డిపిఓ వి.రవి కుమార్, సర్వజన ఆసుపత్రి సూపరింటిండెంట్ డా.ఏ.కృష్ణమూర్తి, డిస్పీలు, తదితరులు పాల్గొన్నారు

# మాస్కు ధరించకపోతే నేరమే

## - జిల్లా ప్రధాన న్యాయమూర్తి

శ్రీకాకుళం : కోవిడ్ పరిస్థితుల రీత్యా మాస్కు ధరించకపోతే నేరం అవుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రామకృష్ణ అన్నారు. కోవిడ్ కేసులు పెరుగుతున్న దృష్ట్యా జిల్లా ప్రజలను ఉద్దేశించి శని వారం ప్రత్యేకంగా ఒక సందేశాన్ని ఇచ్చారు. కోవిడ్ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించినా, కోవిడ్ లక్షణాలు ఉన్నప్పటికి ఇష్టానుసారం బయట తిరుగుతూ వ్యాప్తికి కారణం అవుతున్నా క్రిమినల్ కేసులు పెట్టవచ్చని ఆయన వివరించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించేవారికి జరిమానా, జైలు లేదా రెండూ విధించవచ్చని ఆయ స్పష్టం చేసారు. ఐపిసి సెక్షన్ 188 క్రింద నేరం అవుతుందని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. బాధ్యతా యుతమైన పౌరులుగా వ్యవహరించాలని, చట్టపరమైన చర్యలకు గురికావద్దని ఆయన సూచించారు. మీ ఆరోగ్యం %--% మీరు కాపాడుకోవాలి అంటూ పిలుపునిచ్చిన ప్రధాన న్యాయమూర్తి కోవిడ్ పరిస్థితుల రీత్యా ఎవరికి వారు ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ స్వీయ నియంత్రణ చర్యలు పాటించాలని ఆయన కోరారు. సామాజిక బాధ్యతతో ప్రజలకు పిలుపునిస్తున్నానని పేర్కొంటూ గత ఏడాది మార్చి 22న జనతా కర్ఫ్యూ ప్రారంభం అయిందని తరువాత లాక్ డౌన్ లోకి వెళ్ళామని గుర్తు చేసారు. లాక్ డౌన్ సమయంలో వలసలు వెళ్ళినవారు వందల కిలోమీటర్లు నడిచి స్వగ్రామాలకు చేరుకున్నారని, తమ ప్రయాణంలో భాగంగా ఆకలి, దాహన్ని కూడా లెక్కచేయలేదని అన్నారు. అటువంటి సమయంలో కొంత మంది వితరణశీలురు ఆహార పానీయాలను సరఫరా చేసి కొంత మేర ఆదుకున్నారని గుర్తు చేసారు. లాక్ డౌన్ సమయంలో ఆర్థిక వ్యవస్థ కష్టాల దిశగా వెళ్ళిందని, వర్ణనాతీతంగా మారిందని ఇప్పటికీ అనేక దేశాలు కోలుకోలేదని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. కోవిడ్ కొద్దిగా తగ్గుముఖం పట్టిన సమయంలో సాధారణ జీవన విధానం ప్రారంభం అయిందని, షాపింగు మాల్స్, సినిమా హాల్స్, మార్కెట్లు తదితర ఆర్థిక కార్యకలాపాలు ప్రారంభం అయ్యాయని తెలిపారు. ప్రజల జీవన శైలి సాధారణంగా మారడంతో కోవిడ్ కొత్త రకాలు సైతం వ్యాప్తి చెందడం ప్రారంభం అయిందని అన్నారు. దేశంలో ఆంధ్రప్రదేశ్ తో సహా మహారాష్ట్ర, చత్తిస్ ఘడ్, గుజరాత్, ఉత్తర ప్రదేశ్, ఢిల్లీ, కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్, తమిళనాడు, హర్యానా, రాజస్థాన్, పంజాబ్, తెలంగాణా, ఉత్రఖండ్, పశ్చిమ బెంగాల్ 16 రాష్ట్రాలలో కేసులు అధికంగా వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. కొన్ని రాష్ట్రాల్లో ఆసుపత్రుల్లో బెడ్లు దొరకక, స్మశానాలలో స్థలం దొరకని పరిస్థితులు దాపురిస్తున్నాయని %--% వీటన్నింటికి కారణం ఏమిటి అని ప్రతి ఒక్కరూ విశ్లేషించు కోవలసిన అవసరం ఉందని కోరారు. కేసులు పెరుగుటకు కారణం ఆలోచించాలని, కోవిడ్ టీకా వేసుకున్నప్పటికి కరోనా రాదని భ్రమపడరాదని అన్నారు. టీకా వేసుకున్నప్పటికి కోవిడ్ నిబంధనలు పాటించాల్సిందేనని ఆయన స్పష్టం చేసారు.

వైరస్ సంపూర్ణ నిర్మూలన జరిగే వరకు అప్రమత్తత అవసరం : కరోనా వైరస్ సంపూర్ణంగా భూమిపై నిర్మూలన జరిగే వరకు అప్రమత్తత అవసరమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి అన్నారు. ప్రతి ఒక్కరూ మాస్కు ధరించాలని, భౌతిక దూరం పాటించాలని, తరచూ చేతులు శుభ్రపరచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా పోలీసు యంత్రాంగం సైతం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ మాస్కులు పంపిణీ చేస్తున్నారని చెప్పారు. పూర్తి అసాధారణ పరిస్థితులు తలెత్తితే ప్రభుత్వాలు కూడా ఏమి చేసే పరిస్థితి ఉండదని ప్రతి ఒక్కరూ గమనించాలని సూచించారు.

# అయోధ్య రామ మందిర నిర్మాణంతో హిందువుల కల సాకారం

## - ఆర్ఆర్ సేవ సంఘం వ్యవస్థాపకులు కుప్పిలి అప్పలస్వామి

చోడవరం : దేశ ప్రజలంతా ఎంతగానో ఎదురు చూస్తున్న అయోధ్య రామమందిర నిర్మాణం తో దీర్ఘకాలికంగా ఉన్న హిందువుల కల సాకారమవుతుందని రాజరాజేశ్వరి (ఆర్.ఆర్) సేవా సంఘం వ్యవస్థాపకులు కుప్పిలి అప్పలస్వామి అన్నారు. మండలంలోని గోవాడ గ్రామంలో అయోధ్య రామ మందిర్, హనుమాన్ అచ్చులతో ఉన్న కాషాయం జెండాలను స్థానిక వైసిపి నాయకులు ఏడువాక సత్యారావు తదితరుల చేతుల మీదగా శనివారం భక్తులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అప్పల స్వామి మాట్లాడుతూ ప్రతి హిందువు ఇంటి పైన అయోధ్య రామ మందిర్ జెండా ఎగరాలి అన్నారు. ఈ కార్యక్రమంలో అల్లం రామ అప్పారావు, బెహరా శీను తది తరులు పాల్గొన్నారు.



వైసీపీ జిల్లా కార్యదర్శి ఏడువాక సత్యారావు చేతుల మీదగా జెండాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

### ఉపాధి హామీ పనులను పరిశీలించిన అరకు ఎమ్మెల్యే

అరకులోయ : మండలం లోని పద్మాపురం మేజర్ పంచాయతీ పరిధిలోని రానా జిల్లేడ గ్రామములో శనివారం కు ఎమ్మెల్యే. పాల్గొన్న పర్యటించారు ఇందులో భాగంగా గ్రామంలో జరుగు తున్న ఉపాధి హామీ పథకం పనులను ఆయన పరిశీలిం చారు. పనుల నాణ్యత గురించి ఉపాధి హామీ సిబ్బందిని అడిగి తెలుసు కున్నారు. అనంతరం కూలీ లతో మాట్లాడారు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు.

# రైల్వే పట్టాలపై వివాహిత ఆత్మహత్య



గాజువాక : యాదవ జగ్గరాజు పేటకు చెందిన వివాహిత దువ్వాడ రైల్వేస్టేషన్ రైలు పట్టాలపై ఆత్మహత్య చేసు కుంది. దువ్వాడ పోలీస్టేషన్ పరిధి లో శనివారం ఈ సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.... దువ్వాడ యాదవ జగ్గరాజు పేట కి చెందిన జోగి ఆదిలక్ష్మి (35) శు క్రవారం ఉదయం భర్త తో గొడవపడి అనంతరం ఇంటి నుండి వెళ్లిపోయింది. అయితే శని వారం తుంగ్లాం రైల్వే ట్రాక్ పై మృతి చెంది ఉండటాన్ని గుర్తించి రైల్వే లోకో పైలట్ పోలీసులు కి సమాచారం అందించారు. రైలు పట్టాలపై ఆదిలక్ష్మి తల.. శరీరం వేరువేరుగా పడిపోయి ఉన్నాయి. విష యం తెలుసుకున్న దువ్వాడ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితి సమిక్షించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## వాటంటరీలను సన్మానించిన

# 1వ వార్డు కార్పొరేటర్ అక్కరమాని పద్మావతి రామునాయుడు



భీమునిపట్నం : శనివారం బొగ్గురోడ్డు సచివాలయంలో చిట్టివలస, కొత్తపేట, జ్యూట్ మిల్ ,గాంధీ బొమ్మసెం ఇష్ట కిర్, వాలేంటరీలను 1వ వార్డు కార్పొరేటర్ అక్కరమాని పద్మావతి రామునాయుడు సన్మానించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వాలేంటరీలు మంచి సేవలు చేశారని మంత్రి అవంతి శ్రీనివాస్ అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు, ప్రజలు దృష్టికి తీసుకెళ్లారని కొని యాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి జీరు వెంకటరెడ్డి, మహిళ అధ్యక్షురాలు జీరు సుజాత, కొప్పల కృష్ణ,జీరు శ్రీనివాస్ రెడ్డి,తమ్మిన నర్సింగ రావు, తదితర నాయకులు, కార్యకర్తలు,, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగు నాటకరంగ దినోత్సవ వేడుకలు



విశాఖపట్నం : తెలుగు నాటక రంగ దినోత్సవ వేడుకలు రంగస్థల నాటక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి సందర్భంగా ఏటా నిర్వహించే తెలుగు నాటక రంగ దినోత్సవాన్ని రంగ సాయి నాటక గ్రంథాలయంలో శుక్రవారం కనుల పండుగ్గా సాగింది. ప్రముఖ రంగస్థల, సినీ నటులు ఎస్. కె. మిశ్రో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. లీడర్ దినపత్రిక సంపాదకులు రమణ మూర్తి ప్రత్యేక అతిథిగా, తెలుగు దండు వ్యవస్థాపకులు పరవస్తు సూరి ఆత్మీయ అతిథిగా హాజరై శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా బళ్ల షణ్ముఖరావు రచించిన నటులున్నారు జాగ్రత్త అనే హాస్య నాటికను రంగస్థల నాటక కళాకారులు ప్రదర్శించారు. ఈ నాటకకు పివి రమణ మూర్తి దర్శకత్వం వహించారు. రంగస్థల నాటక సంఘం వ్యవస్థాపకులు బాదంగీర్ సాయి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నగరం లోని రంగస్థల కళాకారులు, సాంకేతిక నిపుణులు హాజరయ్యారు. సీనియర్ పాత్రికేయులు ఎన్. ఎన్. ఆర్. వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ వేడుకల్లో రంగస్థల సీనియర్ నటి హేమ వెంకటేశ్వరి, జమ్మా చినబాబు, బెల్లంకొండ దానయ్య సహకారం అందించారు. నటులున్నారు జాగ్రత్త నాటికలో బి. కేశవ శ్రీ, ఎస్. వి. కె. సాయి కుమార్, ఎస్. ఎస్. గణేష్, రమణ, చిన్నారావు, ఆర్. యశ్వంత్, కె. శ్రీనివాస్, వీరభద్ర రావు, ఇమంది ఈశ్వరరావు, పి. వి. రమణమూర్తి మరియు అంజలి ఘోష్ నటించారు.

# సంపద కేంద్రాలకు తూట్లు



మాకవరపాలెంలో నిరుపయోగంగా ఉన్న సంపద కేంద్రం

మాకవరపాలెం : పల్లెలను చెత్త రహితంగా తీర్చిదిద్ది, తద్వారా గ్రామంలోనే అన్నదాతలకు సేంద్రియ ఎరువులందించాలన్న సంకల్పంతో టీడీపీ ప్రభుత్వ హయాంలో నిర్మాణమైన సంపద కేంద్రాలు నేడు వృధాగా పడివున్నాయి. దీంతో గ్రామాల్లో ఎక్కడికక్కడ చెత్త దర్శన మిస్తోంది. చాలా చోట్ల చెత్తను రోడ్లపైన పారబోస్తుండటంతో జనం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో మండలంలోని 18 గ్రామాల్లో సంపద కేంద్రాలను నిర్మించారు. ఇందులో తామరం ఒక్కటే పని చేస్తోంది. మిగిలిన గ్రామాల్లోని సంపద కేంద్రాల్లో వానపాములను విడుదల చేసి నిరుపయోగంగా వదిలివేశారు. మాకవర పాలెంలో ఇష్టారాజ్యంగా చెత్త పారబోయడంతో సవిటి గెడ్డ పూర్తిగా చెత్తతో పూడుకుపోయింది. ఇక్కడ నిత్యం చెత్తను వేస్తూ నిప్పు పెడు తుండటంతో పొగ వల్ల అటుగా వెళ్లేవారు ఉక్కిరిబిక్కిర వుతున్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో అగ్ని ప్రమాదాలపై అవగాహన సదస్సు






విశాఖపట్నం : అగ్ని మాపక వారోత్సవాల సందర్భంగా చైతన్య పాఠశాలలో జిల్లా సహాయక అగ్ని మాపక అధికారి, సింహాచలం, శ్రీచైతన్య విద్యా సంస్థల - ప్రాంతీయ అధికారి ఆశిబాబు మరియు - అగ్నిమాపక సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొని విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం మరియు వక్తృత్వ పోటీలను నిర్వహించారు. తదననంతరం అగ్ని ప్రమాదాలు జరగటానికి గల కారణాలను వివరిస్తూ, ఒక వేళ - అగ్ని ప్రమాదం జరిగితే వాటిని ఏవిధంగా ఆర్జి వేయవచ్చు. ఆ ప్రమాదాల నుండి ఏవిధంగా వారిని వారు, ఆ ప్రమాదంలో చిక్కుకున్న వారిని రక్షించ వచ్చో వివరిస్తూ నమూన డ్రిల్ ను చేసి చూపించారు. దీనిలో భాగంగా గ్యాస్ లీక్ అయినప్పుడు ఏ విధంగా అరికట్టాలో, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయ్యి అగ్ని ప్రమాదాలు జరగ కుండా ఉండుటకు ఎటువంటి చర్యలను తీసుకోవాలో వివరించారు. అదేవిధంగా పాఠశాలలో ఉన్న అగ్నిమాపక పరికరాల గూర్చి వివరిస్తూ వాటిని ఏవిధంగా ఉపయోగించాలో ప్రయోగాత్మకంగా తెలియపరిచారు. ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే అరికట్టే విధంగా పాఠశాలలో ఒక అత్యవసర స్పందనా దళాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

# మాస్కు ధరించి భౌతిక దూరం పాటించాలి

గోపాలపట్నం : కరోనా సెకండ్ వేవ్ విజృంభిస్తున్న తరుణంలో లో 92 వ వార్డులో విశాఖ పార్ల మెంటరీ నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ జీవీఎంసీ కోఆప్షన్ సభ్యులు బెహరా భాస్కర రావు గారి ఆధ్వర్యంలో వుడా కాలనీ, ప్రశాంతి నగర్, బంకుజంక్షన్, అజంతా పార్క్, పారిశుద్ధ్య కార్మి కులు హైడ్రోక్లోరైడ్ ద్రావణాన్ని జల్లారు అలాగే దోమలు నియంత్రణకు ఫాగింగ్ చేశారు ఈ సందమాట్లాడుతూఒక్కరూ మాస్క్ ధరించాలని అలాగే భౌతిక దూరం పాటించాలని వార్డు ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి వైద్య సిబ్బంది, మలేరియా సిబ్బంది, సచివాలయ సెక్రటరీలు,వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పుత్తడిగైరంపేటలో సామూహిక హారతి కార్యక్రమం

గొలుగొండ : మండలంలోని పుత్తడి గైరంపేటలోని తలుపులమ్మ తల్లికి శుక్రవారం రాత్రి సామూహిక హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు.

సమరసత సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పత్తి రమణ, సమరసత సేవ ఫౌండేషన్ డివిజన్ ప్రచారక్ నక్కా సత్యనారాయణ పాల్గొన్నారు.



భజన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

# మెరుగైన వ్యర్థ నిర్వహణ



విశాఖపట్నం : స్వచ్ఛ విశాఖ సాధన లో భాగంగా మునిసిపల్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్-2016 మరియు ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్-2016 ప్రకారం శాస్త్రీయ పద్ధతిలో మునిసిపల్ ఘన వ్యర్థాల నిర్వాహణ పటిష్టంగా అమలు పరచుటకు మహా విశాఖపట్టణం నగర పాలక సంస్థ వివిధ రకములైన చర్యలను చేపట్టడమైనది. సదరు రూల్స్ ప్రకారం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారు నిర్దేశించిన ఆధునిక మరియు శాస్త్రీయ పద్ధతిలో ఘన వ్యర్థాలను ఉత్పత్తి అయినచోటునే తడి, పొడి, మరియు ప్రమాద కరమైన వ్యర్థాలుగా విభజించి గృహ, వాణిజ్య సము దాయాల నుండి సేకరణ జరుప వలసి నదిగా గతం లోనే జి.వి.ఎం.సి కార్పొరేషన్ తీర్మానం ద్వారా తెలియ చేయడం అయినది. ఉత్పత్తి అయినచోటునే తడి, పొడి మరియు ప్రమాద కరమైన వ్యర్థాలను విభజించి జి.వి. ఎం.సి వారికి అందచేయుట వలన ప్లాస్టిక్ వ్యర్థాలు మరియు ఇతర పొడి వ్యర్థాలును ఉపయోగకరమైన వస్తువులుగా మార్చేం దుకు వీలు పడుతుంది. తడి వ్యర్థాలను కంపోస్టింగ్ పద్ధతి ద్వారా సేంద్రీయ ఎరువులుగా మార్చుట తో పాటు పెరటి పంటలను ప్రోత్సహించవచ్చు. ప్రమాద కరమైన వ్యర్థాలను మరింత మెరుగుగా శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించుటకు వీలు పడుతుంది. ఎవరైనా తడి, పొడి మరియు ప్రమాదకరమైన వ్యర్థాల కోసం మూడు(3) బిన్ లను ఏర్పాటు చేసుకొనలేకపోతే వారిని గుర్తించి ఉచితంగా ఇవ్వటం జరగబడుతుంది. ఇక మీదట విభజించి వ్యర్థాలను ఇవ్వనిఎడల జి.వి.ఎం.సి సిబ్బంది వ్యర్థాల సేకరణను చేపట్టరాదని, దీనికి గాను ప్రజలు సహకరించ వలసినదిగా కమీషనర్ కోరడమైనది. వాణిజ్య సముదాయ ప్రాంతాలలో తడి మరియు పొడి వ్యర్థాలను వేరు వేరుగా సేకరించుటకు గాను ప్రతి 50 మీటర్ల దూరమునకు ట్విన్ (2) బిన్ పద్ధతి ని అందుబాటులోకి తేవటం జరిగినది. ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ నియమాలు 2016 అనుసరించి నగరంలో 50 మైక్రాన్ల కన్నా తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ సంచుల వినియోగం పూర్తిగా నిషేదించడమైనది కావున వాటిని విక్రయించినా లేదా ఉప యోగించినా జరిమాన విధించబడును. దీని ద్వారా మన వనరులను సమర్ధ వంతగా వినియోగించటం తో పాటు పర్యావరణ సమతుల్యతను పరిరక్షించు కోవచ్చు.

# టేకు ప్లాంటేషన్ల పరిశీలించిన డిఎఫ్ఒ



టేకు ప్లాంటేషన్లను పరిశీలిస్తున్న దీశ్యం

కొయ్యూరు : శనివారం నర్సీపట్నం డివిజనల్ అటవీశాఖాధికారి వినోద్కుమార్ టేకు ప్లాంటేషన్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రస్తుతం అడవి అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అక్రమ రవాణా జరగకుండా చూడాలని సూచించారు. డిఎఫ్ఒ వెంట ఎఫ్ఆర్ఒ జి.అనిల్కుమార్, డిఆర్వో కె.వెంకటరమణ, అటవీ సిబ్బంది టి.రమేష్పడాల్, ఆర్.కొండబాబు, కె.దుర్గప్రసాద్, బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## సమరం నుంచి స్వాతంత్ర్యానికి

భారత స్వాతంత్ర్య అమృతోత్సవ సంవత్సరంలో అడుగుపెట్టబోతున్నాం- తొలి శంఖారావం అప్పుడే విన్పించింది. భారత స్వాతంత్ర్యమహోద్యమానికి పదునుపెట్టిన సత్యాగ్రహ సమర శంఖారావాన్ని గాంధీజీ మొదట దక్షిణాఫ్రికాలో వినిపించారు.గాంధీజీ 'సత్యాగ్రహం' పదానికి, ఆ అభేద్య అస్త్రానికి నూటా పదేండ్ల కిందట దక్షిణాఫ్రికాలోనే శ్రీకారం జరుపడం చరిత్రాత్మక విశేషం.

ఈ విశేషాల సంస్మరణ సముచిత రీతిలో ప్రత్యేక సంచికల ప్రచురణతో జరగాలన్న ఆలోచన వచ్చిం ది. అదే సందర్భాన, ఆరేడేండ్ల కిందట, నేను 'సమరం నుంచి స్వాతంత్ర్యానికి' పుస్తకం రాసి ప్రచురించాను. ప్రత్యేక సంచికల ప్రచురణకు సహకారం అర్థిస్తూ అప్పటి జనగామ శాసనసభ్యుడు కాసాని నారాయణ ప్రోత్సాహంతో కొందరు పెద్దల వద్దకు వెళ్లాం. అప్పుడు చాలా కీలకమైన పదవిలో ఉన్న ఒక ఐఏఎస్ ఉన్నతాధికారి 'సారీ, నాకు హైదరాబాద్ గురించి, హైదరాబాద్ స్వాతంత్ర్య పోరాటం గురించి ఏమీ తెలియదు' అన్నాడు. నేను, హైదరాబాద్ సాయుధ పోరాటంలో ఉరిశిక్ష పొందిన మాజీ కామ్రేడ్ నారాయణ అశ్చర్యపడ్డాం. ఆ రోజుల్లోనే మరో ఆశ్చర్యకరమైన వార్త ప్రచారంలోకి వచ్చింది. కొంతకాలం జనతా ప్రభుత్వంలో విదేశాంగ మంత్రిగా వ్యవహరించిన అటల్ బిహారీ వాజపేయి (తర్వాత మూడు పర్యాయాలు ప్రధానిగా ఆయన ప్రమాణ స్వీకారం జరిపారు) భారత పార్లమెంట్‌లో ప్రసంగిస్తూ మన ఒక ఐఏఎస్ ఉన్నతాధికారికి స్వామి వివేకానందుని గురించి తెలియదని చెప్పి ఆశ్చర్యం కలిగించారు.

అనేక విజ్ఞాన శాస్త్రాలు, విషయాలు అపార పరిశోధనలతో విస్తరించిన ఈ ఆధునిక యుగంలో ఎవరూ సర్వజ్ఞులు కాలేరు. సర్వజ్ఞత సాధించడానికి వినయపూర్వకంగా ప్రయత్నించినవారు, నిరంతరంగా శ్రమించినవారు కొందరు లేకపోలేదు. స్వాతంత్ర్య ఉద్యమ ప్రముఖ నాయకుడు, స్వతంత్ర భారత ప్రథమ ప్రధాని (పదిహేడేండ్లు ఆయన ప్రధాని:1946-64) జవహర్‌లాల్ నెహ్రూ పదకొండు సంవత్సరాల జైలు జీవితంలో మూడు చారిత్రక ఉద్గ్రంథాలు రచించారు. గ్రంథాలయాలు, రిఫరెన్సు గ్రంథాలు ఏవీ అందుబాటులో లేకుండానే, మౌలానా అబుల్ కలామ్ ఆజాద్, రంజన్ పండిట్ వంటి మహా మేధావుల, విజ్ఞాన ఖనుల పాండిత్య ప్రకర్ష మీద ఆధారపడుతూ ఆయన ఈ మూడు గ్రంథాలు రాసారు. ఈ మూడు ఉద్గ్రంథాలు నెహ్రూ సర్వజ్ఞతకు అక్షర ప్రతీకలు కావడం విశేషం. స్వాతంత్ర్య పోరాటాలతో పాటు అక్షర కృషికి కూడా అంకితమైన గాంధీజీ, విశ్వకవి రవీంద్రనాథ్ టాగోర్, చక్రవర్తి రాజగోపాలచారి వంటి మహా మేధావుల సహకారం కూడా అప్పుడప్పుడు జవహర్‌లాల్ నెహ్రూకు కారాగారాలలో లభిస్తుండేది.

మొదటి రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ రాజర్షిగా ప్రసిద్ధి పొందారు. మొదటి ఉపరాష్ట్రపతి, రెండవ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ ప్రపంచ ప్రఖ్యాత తత్త్వవేత్త. ఆయన కూడా సారస్వత రంగంలో జవహర్‌లాల్ నెహ్రూ ఉన్నత స్థానాన్ని ఎప్పుడూ గుర్తించేవాడు. కేంద్ర సాహిత్య అకాడమీ స్థాపన జరిగినప్పుడు మొట్టమొదటి అధ్యక్షుడు జవహర్‌లాల్ అయితే బాగుంటుందని గట్టిగా చెప్పినవాడు సర్వేపల్లి రాధాకృష్ణ. తొమ్మిదవ ప్రధాని పీవీ నరసింహారావు ప్రపంచ ప్రఖ్యాత మేధావి, ఆర్థిక సంస్కర్త. భారత స్వాతంత్ర్య ఉద్యమ సారథి గాంధీజీ, ఆయనకు ప్రేరణ కల్గించిన వివేకానందస్వామి, విశ్వకవి రవీంద్రనాథ్ టాగోర్, స్వాతంత్ర్య ఉద్యమానికి ఊపిరులూది ప్రాణం పోసిన బాలగంగాధర తిలక్, గోపాల కృష్ణ గోఖలే, దాదాభాయి నౌరోజీ, సరోజనీనాయుడు, నేతాజీ సుభాష్ చంద్రబోస్, అరవింద ఘోష్, వల్లభ్‌భాయ్ పటేల్, అంబేద్కర్, మదన్‌మోహన్ మాలవీయ, ఉరిశిక్ష తప్పదని తెలిసిన తర్వాత గూడ జైలు డైరీ రాసి తన విశ్వాసాలను వివరించిన భగత్‌సింగ్ వంటి త్యాగధనులు తరతరాలకు స్మరణీయులు. 1757 నుంచి (అవిభక్త బెంగాల్ ఆక్రమణకు ప్లాసీ యుద్ధం నుంచి) 1946 నావికా తిరుగుబాటు సహా దాదాపు రెండు వందల సంవత్సరాల భారత స్వాతంత్ర్య పోరాటంలో లక్షలాది యోధులు స్వాతంత్ర్య పిపాసతో కావించిన త్యాగాలను స్మరించవలసిన సమయం ఇది. ప్రామాణిక స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రను రూపొందించవలసిన తరుణం ఇది. స్వా తంత్ర్య ఉద్యమ చరిత్రను విస్మరించడానికి వీల్లేదు. ఇటీవల అస్సాంలో ఒక ఎన్నికల సభలో ప్రసంగిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ ప్రాచీన అస్సాం చరిత్రలోని ఒక రాజును నిన్న మొన్నటి అస్సాం స్వాతంత్ర్య పోరాట యోధుడిగా ప్రస్తావించారట.


## కోవిడ్ వేక్సిన్ వేయించుకొని... జాగ్రత్తలు పాటించి.. కోవిడ్‌ను జయించాలి

- ఓఎస్డీ ఎన్.సూర్యచంద్రరావు.,



విజయనగరం : విజయనగరం జిల్లా పోలీసుశాఖలో పనిచేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి కోవిడ్ వాక్సినేషను గురించి అవగాహన కార్యక్రమాన్ని శనివారం విజయనగరం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ బి.రాజకుమారి, ఐ.పి.ఎస్ ఆదేశాలతో ఓఎస్డీ ఎన్.సూర్యచంద్రరావు, అద నపు ఎస్పీ (అడ్మిన్) పి.సత్యన్నారాయణరావు ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ పి.సత్యన్నారాయణ రావు మాట్లాడుతూ - ప్రస్తుతం, దేశవ్యాప్తంగారాష్ట్ర వ్యాంప్తంగా, జిల్లా వ్యాప్తంగా కోవిడ్ వైరస్ తీవ్రంగా వ్యాప్తి చెందుతుందని, కోవిడ్ నుండి వైరస్ నుండి రక్షణ పొందేందుకు కోవిడ్‌పై ఫ్రంట్‌లైను వారియర్స్‌గా పోరాటం చేస్తున్న పోలీసు ఉద్యోగులకు కోవిడ్ వేక్సిన్‌ను వేయించేందుకు జిల్లా ఎస్పీ బి.రాజకుమారి ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారని, ఈ అవవకాశాన్ని సద్వినియోగ పురుచుకొని, పోలీస సిబ్బంది, అధికారులు ప్రతిఒక్కరూ కోవిడ్ వ్యాక్సిన్ వేయించు కోవాలన్నారు. కోవిడ్ వ్యాక్సిన్ వేయించుకోవడం వలన, శరీరంలోఏంటీబాడీస్ వృద్ధి చెంది, కోవిడ్ వైరస్ సోకినప్పటికీ, ప్రమాదం ఉండ దన్నారు. ఓఎస్డీ ఎన్.సూర్యచంద్రరావు మట్లాడుతూ- కోవిడ్ 2వ దశలో ప్రమాదకరంగా మారిందని, కోవిడ్ నుండి రక్షణ పొందేందుకు ఖచ్చితంగా కోవిడ్ నిబంధనలు.. భౌతిక దూరం పాటించడం, మాస్కు ధరించడం, సేనిటైజర్‌తో గాని సబ్బుతో గాని చేతులను తరుచూ శుభ్రపరుచుకోవడంతో పాటు తప్పనిసరిగా కోవిడ్ వ్యాక్సిన్ వేయించుకోవాలన్నారు. ఎన్నో వైద్య పరీక్షలు నిర్వహించిన తరువాత ప్రభుత్వం కోవిడ్ వేక్సిన్‌ను వేసేందుకు చర్యలు చేపట్టిందని, ఫ్రంట్‌లైన్ వారియర్స్‌గా ఉండి ప్రజలకోసం సేవ చేసే ప్రతి ఒక్క పోలీసు ఉద్యోగి కోవిడ్ వ్యాక్సిన్ వేయించుకోవాలన్నారు. జిల్లాలో కోవిడ్ బారిన పడి 6గురు పోలీసు సిబ్బందిని, కొంతమంది పోలీసు కుటుంబాల సభ్యులను కోల్పాయమన్నారు. అప్పటికి వేక్సినేషను సదుపాయం లేదని కాని ప్రస్తుతం వేక్సిన్ అందుబాటులోకి వచ్చిందని ఈ సదుపాయాన్ని అందరూ ఉపయోగించుకొని, వేక్సిన్ వేయించు కొని, కోవిడ్ నుండి రక్షణ పొందాలన్నారు. వేక్సినేషనుకు ముందు ఎన్నో పరీక్షలు నిర్వహించి, కోవిడ్19 వైరస్‌పై బాగా పని చేస్తుందని నిర్ధారించిన తరువాతనే వేక్సినేషను ప్రక్రియను ప్రభుత్వం చేపట్టిందన్నారు. వేక్సినేషనుపై ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దని, 18 సం॥లు నిండని పిల్లలు, గర్భిణి స్త్రీలు, బాలింతలు తప్ప మిగతా వారందరూ కోవిడ్ వేక్సిన్ వేసుకోవచ్చునన్నారు. ముఖ్యంగా 45-60 సం॥లు మధ్య వయసు ఉన్న మరియు బిపి, డయాబెటిక్ వంటి రుగ్మతలు ఉన్నవారు తప్పకుండా వేసుకోవా లన్నారు. పోలీసు ఉద్యోగులు ఫ్రంట్‌లైన్ వారియర్స్‌గా ప్రజల మధ్య ఉండి విధులు నిర్వహిస్తున్నారు కాబట్టి, ప్రతి ఒక్క పోలీసు సిబ్బంది కోవిడ్ వేక్సిన్ వేయించు కోవాలన్నారు. ప్రతీ ఒక్కరూ ఏమైనా ఆరోగ్యపరమైన ఇబ్బందులు ఉంటే వైద్యుల సలహాలను పొందాలన్నారు. ప్రోజెక్ట్ ఆఫీసరు డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ టీం (మెడికల్ ఆఫీసరు) డా॥ బాల మురళి కృష్ణ మాట్లాడుతూ - కోవిడ్ వేక్సిన్ వేయించకోవడం వలన మానవ శరీరంలో ఎంటీబాడీస్ ఉత్పత్తి అయి, కోవిడ్ వైరస్ రాకుండా కాపాడుతుందని, ప్రాణనష్టాన్ని నివారించవచ్చునన్నారు.కోవిడ్ వేక్సిన్ వేయించుకోవడం వలన ఎటువంటి నష్టం కలగదన్నారు. ఫ్రంట్‌లైన్ వారియర్స్‌గా కోవిడ్ నియంత్రణకు నిరంతరం ప్రజలకు సేవ చేస్తున్న పోలీసు ఉద్యోగులు కోవిడ్ వేక్సిన్‌ను తప్పనిసరిగా వేసుకోవాలన్నారు. వేక్సినేషను కరోనా నియంత్రణలో బాగా పని చేస్తుందన్నారు. వేక్సిన్ వేసుకోవడంలో ఎవరికైనా ఏమైనా అపోహలు ఉన్నా, వేసుకున్న తరువాత ఎటువంటి ఆరోగ్య సమస్యలు తలెత్తినా తమను సంప్రదించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సత్యన్నారాయణ రావు, ఓఎస్డీ ఎన్.సూర్యచంద్రరావు, ప్రోజెక్ట్ ఆఫీసరు డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ టీం (మెడికల్ ఆఫీసరు) డా. మురళీ కృష్ణ, ఎఆర్ డిఎస్పీ ఎల్.శేషాద్రి, ఎస్బీ సిఐ జి.రాంబాబు, ఆర్‌ఐలు చిరంజీవి, బి.నాగేశ్వరరావు, బి.రమణమూర్తి, కుమార్ పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మహారాష్ట్రలో కొత్తగా 67,123 కరోనా కేసులు



ముంబై: మహారాష్ట్రలో కరోనా వ్యాప్తి ఆందోళన రేపుతున్నది. శుక్రవారం నుంచి శనివారం వరకు కొత్తగా 67,123 కరోనా కేసులు, 419 మరణాలు నమోదయ్యాయి. దీంతో రాష్ట్రంలో మొత్తం కరోనా కేసుల సంఖ్య 37,70,707కు, మరణాల సంఖ్య 59,970కు చేరింది. గత 24 గంటల్లో 56,783 మంది కరోనా రోగులు కోలుకుని ఆసుపత్రుల నుంచి డిశ్చార్జ్ అయ్యారు. దీంతో కరోనా నుంచి కోలుకున్నవారి మొత్తం సంఖ్య 30,61,174కు చేరగా ప్రస్తుతం 6,47,933 యాక్టివ్ కరోనా కేసులు ఉన్నట్లు ఆ రాష్ట్ర ఆరోగ్య శాఖ తెలిపింది. కాగా, దేశవ్యాప్తంగా కరోనా కేసులు, మరణాలపరంగా మహారాష్ట్ర తొలిస్థానంలో కొనసాగుతున్నది.

## కరోనా పేషెంట్లకు శుభవార్త.. రెమ్‌డెసివిర్ ధరలో 50 శాతం తగ్గింపు

న్యూఢిల్లీ : కరోనా కొత్త కేసుల నమోదవుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం గొప్ప నిర్ణయం తీసుకున్నది. రెమ్‌డెసివిర్ మందు ధరను 50 శాతానికి తగ్గించారు. కరోనా వైరస్ చికిత్సలో రెమ్‌డెసివిర్‌ను ప్రధాన ఔషధంగా ఉపయోగిస్తున్నారు. ప్రస్తుతం ఈ ఇంజెక్షన్ ధర రూ.2,450 గా ఉండగా.. తగ్గింపు తర్వాత ఇప్పుడు రూ.1,225 కే లభించనున్నది. రెమెడెసివిర్ ఇంజెక్షన్ ధర తగ్గింపు గురించి సమాచారం ఇస్తూ కేంద్ర ఆరోగ్య మంత్రి డాక్టర్ హర్షవర్ధన్ ట్వీట్ చేశారు. కరోనా వైరస్‌కు గురైన లక్షలాది మంది రోగులకు భారీ ఉపశమనం ఇస్తుండగా.. ప్రాణాలను రక్షించే రెమెడెసివిర్ ఇంజెక్షన్ ధరలను కేంద్ర ప్రభుత్వం 50 శాతం తగ్గించిందని, కరోనా వైరస్ సెకండ్ వేవ్ సమయంలో ఇది కరోనా రోగులకు శుభవార్తే అన్నారు. భారతదేశంలో రోజువారీ కొత్త కేసులు నిరంతరం పెరుగుతున్నందున ఈ సమయంలో ఈ ఇంజెక్షన్ ధర తగ్గింపు చాలా ముఖ్యమైనదిగా పరిగణించబడుతున్నదని మంత్రి హర్షవర్ధన్ పేర్కొన్నారు. కేంద్ర ఆరోగ్య మంత్రి డాక్టర్ హర్షవర్ధన్ ట్వీట్ ప్రకారం, కాడిలా హెల్త్‌కేర్ లిమిటెడ్ రెమ్‌డాక్ ఇంజెక్షన్ ధరను రూ.2,800 నుంచి రూ.899 కు తగ్గించింది.

సినర్జీ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఉత్పత్తి చేస్తున్న రెమ్‌విన్ ధరను రూ.3,950 నుంచి రూ.2,450 కు తగ్గింది. డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ లిమిటెడ్ ఉత్పత్తి చేస్తున్న ఇంజెక్షన్ ధరను రూ.5,400 నుంచి రూ.2,700 కు తగ్గించింది.

మొత్తం ఏడు ఫార్మా కంపెనీలను ప్రస్తావిస్తూ ఆరోగ్య మంత్రి సిప్లా లిమిటెడ్ సిప్రెమి ఇంజెక్షన్ ధరను రూ.4,000 నుంచి రూ.3,000 కు తగ్గించారని రాశారు.

## కవి సమయం

### సత్పురుషులు

తమ పనులను కూడా విడిచి
పరుల కార్యములను చేయువారు సత్పురుషులు
తమకు కార్యభంగము కలుగక
పరుల కార్యములను చేయువారు మధ్యములు
తమ కార్యముల కొరకు
పరుల కార్యములను భంగం చేయువారు రాక్షసులు
తమకు ఏ ప్రయోజనం లేకున్నా
పరుల కార్యములను భంగం చేయువారు నామరహితులు
పుట్టలోని చెదవలె నిరర్థకులు
అతి పవిత్రము, నశ్వేరము, దుర్లభము
మానవ జన్మకు సార్థకము, దివ్యత్వము
చేకూర్చుకొనుటయే మన కర్తవ్యము

...కవితా రచన
సి.ప్రతాప్

## పంచాంగం

మాసం : చైత్ర ; తిథి : షష్ఠి సా.5.56; ఆరుద్ర రా.12.49; వ.ఉ.7.59ల 9.42.

ఆదివారం 18-04-2021

**మేషం :** మీ వాగ్ధాటి, నిజాయితీలు ఎదుటివారిని ఆకట్టు కుంటాయి. స్త్రీల ఆరోగ్యంలో మెళకువ అవసరం. ఆత్మీయులకు విలువైన కాను కలు అందజేస్తారు. ఉద్యోగస్తులు విశ్రాంతికై చేయు యత్నాలు అనుకూలిస్తాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచిది కాదు. **వృషభం** :బంధు మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. మీ శ్రీమతి సలహా పాటించడం వల్ల ప్రయోజనం ఉంటుంది. దీర్ఘకాలికంగా ఆగిపోయిన ధనం చేతికి వస్తుంది. లక్ష్య సాధనపై దృష్టి పెట్టడానికి సరైన సమయం. స్థిరాస్తుల అభివృద్ధి, కొనుగోలు యత్నాల విషయాలలో పునరాలోచన అవసరం. **మిథునం** :ఆర్థిక పరిస్థితి నిరాశ పరుస్తుంది. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి. దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. బంధు మిత్రుల నుంచి విమర్శలు ఎదుర్కొంటారు. ఫైనాన్సు, చిట్‌ఫండ్ రంగాల వారికి ఖాతాదారుల నుంచి ఒత్తిడి, చికాకులు ఎదుర్కొంటారు. స్త్రీలు షాపింగ్ వ్యవహారాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల మెళకువ అవసరం. **కర్కాటకం** : ఆర్థిక వ్యవహారాలు నిరుత్సాహకరంగా ఉంటాయి. రాజకీయ కళా రంగాల వారికి విదేశీ పర్యటనలు అనుకూలిస్తాయి. ప్రముఖుల కలయికతో ఒక వ్యవహారం సానుకూలం అవుతుంది. కాంట్రాక్టులు దక్కుతాయి. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగలకు ఇంటర్వ్యూలలో మెళుకవ అవసరం. ఖర్చులు అధికమవుతాయి.

**సింహం** :ఆత్మీయుల మధ్య కానుకలు పరస్పరం ఇచ్చిపుచ్చుకుంటారు. నూతన వ్యాపారాలలో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. అవగాహన లేని విషయాలకు దూరంగా ఉంటే మంచిది. దంపతుల మధ్య కొత్తకొత్త విషయాలు చర్చకు వస్తాయి. ఖర్చులు అధికం అయినా ప్రయోజనకంగా ఉంటాయి. స్త్రీలకు పరిచయాలు, వ్యాపకాలు అధికమవుతాయి. **కన్య** : వ్యాపారాల్లో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. నిరుద్యోగులు ఇంటర్వ్యూల్లో రాణిస్తారు. మీ శ్రమకు తగిన గుర్తింపు, ప్రతిఫలం లభిస్తాయి. మీ మాటకు ఇంటా బయటా ఆదరణ పెరుగుతుంది. చేపట్టిన పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కొంటారు. మీ వాహనం ఇతరులకిచ్చి ఇబ్బందులెదుర్కొంటారు. **తుల** : ఆర్థిక లావాదేవీలు, కుటుంబ సమస్యలు చక్కగా పరిష్కరిస్తారు. ప్రముఖుల కలయిక ఆశించిన ప్రయోజనం ఉంటుంది. నూతన పరిచయాలు, సంబంధ బాంధవ్యాలు మీ పురోభివృద్ధికి ఎంతగానో సహకరిస్తాయి. వృత్తి వ్యాపారాలలో ఆటంకాలను అధికమిస్తారు. స్త్రీలకు ఆరోగ్యంలో మెళకువ అవసరం. నిరుద్యోగులకు అశాజనకం. **వృశ్చికం** :స్త్రీలు పని దృష్ట్యా ఒత్తిడి, చికాకులకు ఎదుర్కొంటారు. ఏ విషయంపై అయినా స్పందించే ముందు పరిణామాలు ఎలా ఉంటాయో మరొక్కసారి ఆలోచించండి. చేతి వృత్తుల వారికి సదావకాశాలు లభిస్తాయి. ప్రేమికులకు పెద్దల నుంచి ప్రోత్సాహం, సన్ని హితుల సహకారం ఉంటాయి. నిరుద్యోగులు నిరాశ, నిస్పృహలకు లోన వుతారు. **ధనుస్సు** :ఆర్థిక వ్యవహారాలు, నూతన పెట్టుబడులకు సంబంధించి స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. నిరుద్యోగులకు మధ్యవర్తుల పట్ల అప్రమత్తత అవసరం. స్త్రీలు, గృహోపకరణాలకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. దూర ప్రయాణాలలో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. మీ మనసుకు ఊరట, ఉల్లాసం కలిగించే సంఘటనలు జరుగుతాయి. **మకరం** : మిత్రులకు పెద్ద మొత్తంలో ధన సహాయం చేసేటపుడు పునరాలోచన అవసరం. మిత్రులకు పెద్ద మొత్తంలో ధన సహాయం చేసేటపుడు పునరాలోచన అవసరం. మనసులో భయాందోళనలూ అనుమానాలూ ఉన్నా, ధాంభికం ప్రదర్శించి పనులు సాఫీగా పూర్తి చేస్తారు. మీ అభిప్రాయాలకు తగిన వ్యక్తితో పరిచయాలేర్పడతాయి. స్వయంకృషితో వ్యాపారాలలో బాగా రాణిస్తారు. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. **కుంభం** : కుటుంబీకులతో కలిసి నూతన ప్రదేశాలను సందర్శిస్తారు. మిత్రుల, సహోదరుల సాయంతో మీ పనులు సులువుగా పూర్తి చేయ గలుగుతారు. వృత్తి కళా రంగాలలో మీ ప్రాధాన్యత అధికమవుతుంది. అనుకోని మార్పులు ఏర్పడటంతో రోజువారీ మీ కార్యక్రమాలు సకాలంలో జరుగక అసహనం పెరుగుతుంది. హోటల్, క్యాటరింగ్ వ్యాపారులకు లాభం చేకూరుతుంది. **మీనం** : ఇంటా బయటా కూడా తలపెట్టుకున్న పనులకు ఆటంకాలు తప్పక పోవచ్చు. ప్రచారసాధనాలు, రవాణా రంగాల్లో మీ పెట్టుబడులు సత్ఫలితాల నిస్తాయి. విహార స్థలాలు, దేవాలయాలను సందర్శిస్తారు. స్థిరచరాస్తుల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తారు. ప్రత్యర్థులు ఎత్తులు తెలిసేదాకా మీ నిర్ణయాలను వెల్లడించక పోవడం శ్రేయస్కరం.వ్యాపారాల అభివృద్ధికి చేపట్టిన పథకాలు, ప్రణాళికలు సత్ఫలితాలను



## శుభ ఫలితాలనిచ్చే సుబ్రమణ్యస్వామి

### సంకీర్తన

ఒకే శరీరంలో ఆరుముఖాలు పన్నెండు చేతులు గల కార్తికేయునికి సహాయకులుగా పార్వతిదేవి నూపురం నుంచి తొమ్మిది మంది వీరులు జనించారు. వీరబాహు, వీరకేసరి, వీర మహేంద్ర, వీర మహేశ్వర, వీర పురంధర, వీర రాక్షస, వీర మార్తాండ, వీరాంతక, వీర ధీర అని వారిని పిల్వడం జరుగుతోంది. విష్ణు ఆదేశం మేరకు శివుడు ఆ బాలుని నుంచి ప్రణవోపదేశం పొందాడు. ఆ కారణంగా సుబ్రహ్మణ్యేశ్వరుడికి, శివగురు, స్వామినాథ, దేశిక అనే పేర్లు వచ్చాయి. కుమారస్వామి ఇంద్రుని కుమార్తె అయిన దేవయానిని, శివమూర్తి కుమార్తె వల్లీదేవిని వివాహమాడాడు. అలాగే ఆ స్వామి నెమలిన తన వాహనంగానూ, కోడి పుంజును తన ధ్వజంగానూ చేసుకున్నాడు. ఆ కారణంగా స్వామి శిఖివాహనుడు, కుక్కుట ధ్వజుడయ్యాడు. సుబ్రమహ్మణ్యేశ్వ రుడి ధ్వజమందు కోడి పుంజు ఉంటుంది. కో అనే ధ్వని ప్రణవమును సూచిస్తుంది. జ్ఞాన భానూదయము నకు ధ్వని సంకేతం. అలాగే స్వామి వాహనమైన నెమలి పురివిప్పి నర్తించునపుడు ఓంకార రూపంలో ఉంటుంది. ఆ కారణంగా స్వామిని ప్రణవ స్వరూపుడిగా చెబుతారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని సేవించే సమయంలో ఉరగేశ్వ రాయనమః మహోరణాయనమః అని కీర్తించడం జరుగుతోంది. వల్లీదేవి స్వరూపంలో ఉన్నదని, స్వామి కూడా సర్ప రూపంలో ఉంటాడని పురాణాల ద్వారా అవగతమవుతోంది.తెలుగు రాష్ట్రాలలో సుబ్రహ్మణ్య షష్టి పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపు కుంటారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు ఈ పర్వదినం రోజున స్వామికి ఘనంగా పూజలు నిర్వహిస్తారు. సుబ్రహ్మణ్య షష్టిరోజున వేకువజామునే నిద్రలేచి తలంటు స్నానం చేస్తారు. అనంతరం సుబ్రహ్మణ్యేశ్వరునికి సమర్పించడానికి చిలీ (నువ్వులు, బెల్లంతో కలగలిపినది) తయారుచేసి, కొబ్బరికాయలు, అరటిపళ్ళు, పాలు, కోడిగుడ్లతో బయలుదేరుతారు. సుబ్రహ్మణ్యే శ్వరుడు సర్పాకారుడు కావడంవల్ల సమీప ప్రాంతాలలో ఉన్న పుట్టలకు చేరుకుని పుట్టను శుద్ధిచేసి, పసుపు, కుంకుమ బొట్లు, అందమైన ముగ్గులతో అలంకరిస్తారు. అనంతరం, పాలు కోడి గుడ్లను పుట్టలలోవేసి, ప్రసాదాలను, కొబ్బరి కాయలను నివేదిస్తారు. స్వామిని భక్తితో పూజిస్తూ, భజన గీతాలు, భక్తి పాటలతో కీర్తిస్తారు. అనంతరం పుట్ట మన్నును తమ చెవులకు రాసుకుంటారు. అలా చేయడంవల్ల తమకు చెవికి సంబంధించిన వ్యాధులు దరిచేరవని నమ్ముతారు.అలాగే మహిళా భక్తులు, పుట్టలో పాలుపోసి, పుట్ట చుట్టూ భక్తి శ్రద్ధలతో ప్రదక్షిణలు చేస్తారు. సంతాన ప్రాప్తికోసం స్వామిని మనసావాచా ఆరాధిస్తారు. పిల్లలు, స్వామికి ప్రణామాలు అర్పించి మందుగుండు సామాను కాలుస్తారు. అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే సుబ్రహ్మణ్య ఆరాధన శక్తిని, ఐశ్వర్య మహద్భా గ్యాలను కల్గిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. ఆ సుబ్రహ్మణ్యే శ్వరుని అపార కృపా రసామృతం అందరిమీదా వెల్లివిరియాలని మనసావాచా అందరూ పూజిస్తారు.

**కుజదోష నివారణకు** : పార్వతీపరమేశ్వరుల మంగళ´రమె%న ప్రేమకు, అనుగ్రహానికి ఐక్యరూపం సుబ్రహ్మణ్య స్వామి. స్వామి అనే నాయధేయం కేవలం సుబ్రహ్మణ్యానికి సొంతం. దేవసేనాధిపతిగా, సకల దేవగణాల చేత పూజలందుకునే దె%వం కుమారస్వామి అని పురాణాలు చెబుతున్నాయి. అలాంటి షణ్ముఖుని అనుగ్రహం పొందగలిగితే స్కంద పంచమి, కుమార షష్టి రోజున స్వామని పూజించాలి. కుమారస్వామని పూజిస్తే గౌరీశంకరుల కటాక్షం మనకు లభించినట్టేనని పురాణాలు చెబుతున్నాయి. శివపార్వతుల తనయుడైన కుమారస్వామి గంగాదేవి గర్భంలో పెరిగాడు. ఆమె భరించ లేకపోవడంతో, ఆ శిశువు రెల్లుపొదల్లో జారిపడింది. ఆ శిశువును కృత్తికా దేవతలు ఆరుగురు స్తన్యమిచ్చి పెంచారు.

జారిపడినందున ఆ శిశువునకు స్కందుడని, రెల్లుగడ్డిలో ఆవిర్భవించడంతో శరవణుడని, కృత్తికా దేవతలు పెంచడంతో కార్తికేయుడని కుమారస్వామి అని పిలుస్తారు. ఇక సుబ్రహ్మణ్యునికి ఉన్న ఆరుముఖాలకు ప్రత్యేకతలు ఉన్నాయి. ఆరు ముఖాల స్వామిగా ఆనందదాయ కుడిగా స్వామి కరుణామయుడిగా భక్తులచే నీరాజనాలు అందు కుంటున్నాడు. అందుచేత ఆషాడ మాస శుక్లపక్ష పంచమి, షష్టి పుణ్యదినాల్లో భక్తులు స్వామిని విశేషంగా సేవిస్తారు.

## కరోనా కేసులు పై సర్పంచ్ సిరపురపు స్పందన

### పరవాడలో శానిటేజేషన్ పిచికారీ



పరవాడ : పరవాడ గ్రామం లో కోవిడ్ పాజిటివ్ కేసులు వచ్చిన సంగతి అందరికీ తెలిసిందే. దీనిపై స్పందించిన పరవాడ గ్రామ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు శనివారము పరవాడ గ్రామమంతా శానిటైజేషన్ చేయించారు. అనంతరము అయన మాట్లాడుతూ కరోనా మహమ్మారి విలయతాండవం చేస్తున్న వేళ ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచించారు. ప్రతి ఒక్కరు విధిగా మాస్కు ధరించాలి అని అన్నారు. భౌతిక దూరం పాటించిలి అని సూచించారు. అత్యవసరము అయితే తప్ప ఇంట్లో నుండి బయటికి రాకూడుదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పరవాడ గ్రామ కార్యదర్శి అచ్యుతరావు, పోతల అప్పలనాయుడు, సిరపురపు రాజేష్, పైల రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ



చోడవరం : తిరుపతి ఉప ఎన్నికల ఎంపీ స్థానానికి పోటీ చేస్తున్న గురుమూర్తి కి మద్దతుగా ప్రచారం నిర్వహించిన అనంతరం చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ శ్రీ వారిని శనివారం దర్శించుకున్నారు. ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.

# మోద కొండమ్మ రాట శంకుస్థాపన





శంకుస్థాపన చేసిన ఎంపీ గొట్టేటి మాధవి, ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

పాడేరు : ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దైవంగాఏజెన్సీ ప్రజల ఇలవేల్పుగా రాష్ట్ర పండుగగా గుర్తింపు పొంది, పాడేరులో వేలసియున్న మోదకొండమ్మ అమ్మవారి పండుగ(జాతర)మహోత్సవాలు, మే నెల 16, 17, 18 తేదీలలో జరుపుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి శనివారం ఉదయం 10గంటలకు పాడేరు విశాఖపట్నం వెళ్లే మెయిన్ రోడ్డు క్రింద బజార్ భవాని కట్ పిష్ సెంటర్ నందు శతకం పట్టు వద్ద ఆలయ ప్రధాన అర్చకులు గ్రామ పెద్దలు నిర్ణయం మేరకు పందిరి రాట్ట వేసిన పాడేరు శాసన సభ్యులు, ఆలయకమిటీ ఛైర్ పర్సన్ కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అరుకు ఎంపీ గొట్టేటి మాధవి వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోదకొండమ్మ పండుగా గత రెండు సంవత్సరాలుగా పండుగ మహోత్సవములు ఎన్నికలు, కరోనా కారణంగా జరగలేదని ఈసారి పండుగను ప్రతిష్టాత్మకంగా చేపట్టి ఉత్సవాలు ఘనంగా జరిపించుటకుఅన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. మోదకొండమ్మ అమ్మవారి పాదాలవద్దమంచినీటిసదుపాయం,మరుగుదొడ్లు ఏర్పాటుచేశామని, అలాగే పాడేరు జాతరకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు గురికాకుండా పారిశుధ్య పనులు,మంచినీటి సౌకర్యం, రవాణా వంటివి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు గిరిజన నాగరికత చాటిచెప్పే దిమ్సా, కోయ నృత్యాలు, కళాజాత, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు.పండుగ మూడు రోజులు పాడేరు లో గట్టి పోలీసుల బందోబస్తు ఏర్పాటుచేస్తామని, మంచినీటి సదుపాయం మొబైల్మరుగుదొడ్లు, రవాణా సదుపాయం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే మతాబు (మందుగుండ) సామగ్రి వెలిగించుటకు ప్రత్యేక స్థలాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలోరాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ తమరబ్బ నర్సింగరావు మాజీ మంత్రి మణికుమారి ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షులు కొట్టగుల్లి సింహాచలం నాయుడు, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు, శివరాత్ర నాగేశ్వరరావు, బూరెడ్డి రామోహన్ నాయుడు, వెయ్యాకుల సత్య నారాయణ, బోనంగిరమణ, దామోదరం, రమేశ్, గోపి నాయుడు తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వార్డు ప్రజలకు

# ఏ ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి

### జివియంసి 32వ వార్డ్ కార్పొరేటర్ కందుల నాగరాజు



విశాఖపట్నం : వార్డు ప్రజలకు ఏ ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని జీవీఎంసీ 32వ వార్డ్ కార్పొరేటర్ కందుల నాగరాజు అధికారులను ఆదేశించారు. వార్డు పరిధిలో పూతివారిమాన్యం లో ఒక వ్యక్తి కి కరోనా సోకిందన్న సమాచారం అందుకున్న నాగరాజు పూతివారి మాన్యం వీధిలో పర్యటించి ప్రజలకు ఆందోళన చెందవద్దని ధైర్యం చెప్పారు. మలేరియా అధికారులకు సమాచారం అందించి వార్డు మొత్తం సోడియం హైపో క్లోరైట్ పిచికారీ చేయాలని ఆదేశిం చారు. వెంటనే నాగరాజు ఆదేశాలకు స్పందించిన జీవీఎంసీ సిబ్బంది పూతి వారి మాన్యంలో బ్లీచింగ్ చల్లి సోడి యం హైపోక్లోరైట్ పిచికారీ చేశారు. మొత్తం ప్రక్రియను దగ్గర ఉండి పర్యవేక్షించిన నాగరాజు మాట్లాడుతూ కరోనా పట్ల ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం సూచించిన జాగ్రత్త లను పాటిస్తే కరోనా దరి చేరదన్నారు.నలభై సంవత్సరాలు దాటిన వారందరూ వాక్సిన్ వేయించు కోవాలని కోరారు. నాగరాజు చేపట్టిన చర్యలపట్ల వార్డు ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు.

## గోవాడ లో ఘనంగా

# సీతారాముల కళ్యాణ రాట మహోత్సవం



ఉత్సవ మూర్తుల ఆభరణాలను ఊరేగింపుగా తీసుకెళ్తున్న దృశ్యం

చోడవరం : మండలంలోని గోవాడ గ్రామంలోని సీతారాముల కళ్యాణ రాట మహోత్సవం శనివారం ఘనంగా జరి గింది. వైసిపి జిల్లా కార్యదర్శి ఏడువాక సత్యారావు, స్థానిక భక్తులతో కలిసి శాస్త్రయుక్తంగా స్వామివారి ఉత్సవం జరిపించారు. శ్రీరామ నవమి సందర్భంగా సీతా రామ లక్ష్మణ సహిత ఆంజనేయ స్వామి ఉత్సవ మూర్తులకు ఇతడి కిరీటాలు, వెండి నేత్రాలను మాజీ సర్పంచ్ ఏడువాక లక్ష్మణ్ కుమార్, మాధవి దంపతులు తయారు చేయించి ఊరేగింపుగా వెళ్లి స్వామి వారికి కానుకగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏడువాక అమ్మ యమ్మ, ఉప సర్పంచ్ నాగేశ్వరరావు, అల్లం రామ అప్పారావు, బేరా సత్యారావు ఏడువాక అర్జునరావు, ఏడువాక సురేష్, కుంచం రాము, గోపి, కుప్పిలి అప్పలస్వామి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అన్నవరం దేవస్థానం నాయీ బ్రాహ్మణులకు

## యూనిఫాం వస్త్రములు పంపిణీ



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం కేశఖండన శాల నందు పని చేస్తున్న నాయీ బ్రాహ్మ ణులకు దేవస్థానం ఛైర్మెన్ ఐ.వి.రోహిత్, దేవస్థానం కార్య నిర్వహణాధికారి వేంద్ర త్రినాధ రావు, ఏఈవో పాలంకి జగ్గారావు చేతులు మీదుగా యూనిఫాం వస్త్రములు (రెండు షర్టులు, రెండు పంచెలు) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయీ బ్రాహ్మణులు యూని ఫాం బట్టలు పంపిణీ చేయడంపై ఈవో త్రినాధరావు,ఛైర్మన్ ఐ.వి. రోహిత్ లకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## కేంద్రం అనుసరిస్తున్న

# కార్మిక విధానాలను వ్యతిరేకిస్తూ నిరసన




ములగాడ: ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న ప్రధాని మోదీకి ప్రజలు, కార్మికులు బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని షిప్‌యార్డ్ గుర్తింపు యూనియన్ ప్రతినిధులు రమణమూర్తి, చంటిబాబు, గొవింద్ పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసే కుట్రలు మానుకోవాలన్నారు. లాభాల్లో ఉన్న పరిశ్రమలను ప్రైవేటీకరించాలన్న యోచన మానుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా శనివారం షిప్‌యార్డ్ గేటు వద్ద ప్లకార్డులతో మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేంద్రం తన నిర్ణయాలు మార్చుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# గౌరవంగా జీవించే హక్కు కల్పించండి



గాజువాక : విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ ఆర్చి వద్ద 65 వ రోజు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షను విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ సభ్యులు మురళి రాజు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మురళి రాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గాన్ని ఆత్మగౌరవంతో గౌరవంగా జీవించే హక్కును లాక్కొని బానిసలుగా బతికే లేబర్ కోడ్లను అమలు చేస్తోందని ఆయన అన్నారు. మేడే స్ఫూర్తిదాయకంగా ఉన్నా ఎనిమిది గంటల పని విధానాన్ని తూట్లు పొడిచి రోజుకి కి 12 గంటల నుంచి 14 గంటల వరకు పనిచేస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటికే బీజేపీ పాలిత రాష్ట్రాలైన ఉత్తర ప్రదేశ్ , మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలలో అమలవుతుందని ఆయన వివరించారు. తద్వారా విశ్రాంతి దొరక్క ఆరోగ్యం క్షీణించి వ్యాధులు పాటుపడతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా ఈరోజు కరోనా సెకండ్ వేవ్ భారత్ లో ఎక్కువ అవడానికి ఇదే ప్రధాన కారణమని ఆయన అన్నారు. మనలను మనం కాపాడుకోవడానికి జరుగుతున్న ఉద్యమాలను బలపరచడం మనందరి ప్రధాన కర్తవ్యమని ఆయన పిలుపునిచ్చారు. పోరాట కమిటీ సభ్యులు వైటి దాస్ మాట్లాడుతూ గౌరవంగా జీవించడం అంటే ఉపాధి భద్రతతో కూడినదై ఉండాలని ఆయన అన్నారు. అది నేడు కొరవడిందని ఫిక్స్డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ పేరుతో అది నేడు అమలవుతుందని ఆయన వివరించారు. అది కూడా మన విశాఖ నగరంలోనే షిప్యార్డ్ లో అమలు చేస్తున్నారని ఆయన తెలియజేశారు. ఈ చట్టాలను పార్లమెంటులో ఆమోదించిన ఆ సమయంలో మన రాష్ట్రంలో ఉన్న ప్రధాన పార్టీలు వీటిని అంగీకరించాయని ఆయన గుర్తు చేసారు. ఉపాధి భద్రత కరువు ఐతే గౌరవంగా జీవించడం సాధ్యమని ఆయన తెలియజేశారు. గౌరవంగా జీవించడం కోసం జరుగుతున్న ఉద్యమాల్లో భాగస్వాములు అవ్వడం మనందరి భాద్యత అని ఆయన పిలుపునిచ్చారు. కో కన్వీనర్ కె.సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలను కల్పిస్తామని వాగ్దానం చేశారని ఆయన గుర్తు చేశారు. దాన్ని ప్రశ్నించిన వారితో మన మోడీ బజ్జీలు అమ్ముకోవడం కూడా ఉపాధి అని ఆయన అనడం ఆశ్చర్యం కలిగిస్తోందని ఆయన ఎద్దేవా చేసారు. ఉపాధి అంటే ప్రభుత్వం ద్వారా ప్రజల మౌలిక వసతులను కల్పించే ప్రభుత్వ పరిశ్రమలను స్థాపించి తద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి హామీ ఇవ్వడం అని ఆయన వివరించారు. అటువంటి ప్రభుత్వం పరిశ్రమలను మూసేసి డాంబికంగా దేశం అభివృద్ధి చెందుతుందని ప్రకటించే మన ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. వివిధ విభాగాల పోరాట కమిటీ నాయకులు యు. వెంకటేశ్వర్లు, విభాగాల అధ్యక్ష కార్యదర్శులు ప్రసంగిస్తూ లేబర్ చట్టాలలో జరుగుతున్న మార్పులను వివరించారు. తద్వారా కార్మిక వర్గానికి జరిగే ప్రమాదాన్ని వివరిస్తూ కార్యకర్తలను ఉత్తేజ పరిచారు. దీనిలో పోరాట కమిటీ సభ్యులు వరసాల శ్రీ నివాస్,వి.ప్రసాద్, కె.బాలశౌరి, డి.సత్యనారాయణ, వి.మరళి, త్రినాథ్, ఎ.వి.కె.రాజు,ఎ.డి.ప్రసాద్, కె.రవి,అప్పలరాజు, యస్.కె.సత్యనారాయణ, మల్లికార్జున రావు విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు, కార్యకర్తలు అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమంగా గ్రావెల్‌ను తరలిస్తున్న వ్యక్తి పై చర్యలు తీసుకోవాలి

భీమునిపట్నం: భీమునిపట్నం మండలం, చిప్పాడ గ్రామంలో రెవెన్యూ సర్వే నంబర్ 52లో అక్రమంగా గ్రావెల్ ను తరలిస్తున్న వ్యక్తి పై చిప్పాడ పంచాయతీ, గ్రామ ప్రజలు స్థానిక తహశీల్దార్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆ ఫిర్యాదు లో చిప్పాడ గ్రామంలో వెంపాడ సూరిబాబు అనే వ్యక్తి ఎటువంటి పర్మిషన్ లేకుండా, మైనింగ్ బిల్లు లు కట్టకుండా ప్రభుత్వ ఖజానాను కొల్లగొడుతు కొండ గ్రావెల్ ను పగలు, రాత్రి తేడా లేకుండా ప్రొక్లనైర్ తో తరలిస్తున్న విషయం పలుమార్లు క్రింద స్థాయి అధికారులు కు చెప్పిన పట్టించుకోలేదని అన్నారు. అందువలన సరైన విచారణ జరిపి ప్రభుత్వ గ్రావెల్ ను తరలిస్తున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ ను ఆ ఫిర్యాదు లో కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సరగడ అప్పారావు, ప్రెసిడెంట్ అప్పన్న తదితరులు పాల్గొన్నారు.



ఎండలు మండిపోతున్న తరుణంలో గ్రేటర్ విశాఖ 90వార్డు వినోద్ నగర్ లో స్థానికుల అభ్యర్థన మేరకు ప్రజా బోరుకు మరమ్మతులు చేయించి ప్రజలకు అందుబాటులో ఉంచిన వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ

## 80 అడుగుల రహదారికి పెద్ద బజారు తరలింపు

### జిల్లా కలెక్టర్ జె.నివాస్



శ్రీకాకుళం : నగరంలో పెరుగుతున్న కోవిడ్ కేసుల దృష్ట్యా స్థానిక పొట్టి శ్రీరాములు మార్కెట్ ను 80 అడుగుల రహదారికి తరలించినట్లు జిల్లా కలెక్టర్ మరియు ప్రత్యేక అధికారి జె.నివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన జారీచేసారు. నగరంలో రోజు రోజుకు కరోనా కేసులు పెరుగుతున్నాయని, ప్రస్తుతం పెద్ద బజారులో ఉండే రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రజల ఆరోగ్యం దృష్ట్యా 80 అడుగుల రహదారికి తరలించినట్లు కలెక్టర్ చెప్పారు. ఆదివారం నుండి 80 అడుగల రహదారిలో నిత్యావసర సరుకులు, కూరగాయలు, పండ్లు, చేపలు, మాంసం తదితర విక్రయాలు జరుగుతాయని చెప్పారు. వీరితో పాటు తోపుడుబండ్ల వ్యాపారాలను కూడా అక్కడకే మార్పుచేసినట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో స్పష్టం చేసారు. కరోనా కట్టడికి మాస్కుధారణ తప్పనిసరి అని కావున మార్కెట్ కు వచ్చే ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా మాస్కును ధరిస్తూ, సామాజిక దూరం పాటించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## కోవిడ్ కేసుల తీవ్రత దృష్ట్యా ప్రజల ఫిర్యాదుల పరిష్కారానికి 'టెలి స్పందన'

**- విజయనగరం జిల్లా ఎస్పీ బి.రాజకుమారి, ఐపిఎస్**



విజయనగరం : విజయనగరం జిల్లాలో ప్రస్తుతం 2వ దశ కరోనా కేసులు రోజు రోజుకు పెరుగుతున్న దృష్ట్యా ప్రతీ సోమవారం జిల్లాపోలీసు కార్యాలయంలో ప్రజల ఫిర్యాదుల స్వీకరించేందుకు నిర్వహిస్తున్న "స్పందన" కార్యక్రమాన్ని రద్దు చేస్తూ, 'టెలి స్పందన' కార్యక్రమాన్ని నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ బి.రాజకుమారి శనివారం తెలిపారు. కరోనా రోజు, రోజుకు తీవ్ర రూపం దాల్చి కేసుల సంఖ్య తీవ్రంగా పెరుగుతున్న నేపథ్యంలో జిల్లా నలు మూలల నుండి వచ్చే ఫిర్యాదుదారులఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని స్పందన కార్యక్రమాన్ని రద్దు చేసామన్నారు. కానీ, ప్రజలెవ్వరూ నిరుత్సాహపడాల్సిన అవసరంలేదని తమ ఫిర్యాదులను సోమవారం నాడు ఉదయం 10-30గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు 08922-276163కు ఫోను చేసి, తమ ఫిర్యాదు అంశాలను జిల్లా ఎస్పీకు తెలుపుకోవచ్చునన్నారు. ఫిర్యాదుల వివరాలను నమోదు చేసుకొని, సంబంధిత పోలీసు అధికారులకు నివేదించి, సమస్య పరిష్కారానికి చొరవ చూపనున్నట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. కావున, ప్రజలెవ్వరూ సోమవారం జిల్లా పోలీసు కార్యా లయంకు రానవసరం లేదని, ఫిర్యాదు చేయాల్సిన వివరాలను 08922-276163కు ఫోను చేసి తెలిపాల్సిందిగా జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ బి.రాజకుమారి తెలిపారు.

# ఆరు రోజుల్లో నాడు నేడు బిల్లులు సమర్పించకపోతే జీతాలు నిలుపుదల

**- జి.బొడ్డాపుట్టు హెచ్ ఎం రూపవతి పై ఆగ్రహం - ఐటీడీఏ పి ఓ డా.వెంకటేశ్వర్ సలిజామల హెచ్చరిక**

హుకుంపేట/పాడేరు : మనబడి నాడు నేడులో చేసిన పనుల బిల్లుల వివరాలు ఈనెల 23వ తేదిలోగా సమర్పించాలని సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారి డా.వెంకటేశ్వర్ సలిజామలఆదేశించారు.శనివారం మండలంలోని జి. బొడ్డా పుట్టు గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొత్తగా నిర్మించిన మరుగుదొడ్లు, పాత మరుగుదొడ్లు, స్నానాలు గదులు తనిఖీ చేశారు. పనుల్లో నాణ్యత లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానోపాధ్యాయురాలు పనితీరు మార్చుకోవాలన్నారు. రూ.42లక్షలతో చేపట్టిన ఆధునీకరణ పనులు తనిఖీ చేసి అసంతృప్తి వ్యక్తం చేశారు.విద్యుత్ పనులు, వాటర్ ట్యాంకు పనులు స్నానాలు గదులు వాటర్ లీకేజీ ,మురుగు కాల్వలుపరిశీలించి ఆగ్రహం వ్యక్తం చేశారు. అసంపూర్తిగా ఉన్నపనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పనులు పూర్తిచేసి ఫోటోలు చూపించాలని సూచించారు.అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు.అందరూ సమన్వయంతో పనిచేసి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఆతరువాత గత్తుమ్ గ్రామంలో పర్యటించారు. రూ.42 లక్షలతో గ్రామ సచివాలయం పనులు పరిశీలించారు.గ్రామస్తులు లతో మాట్లాడి సమస్యలను అడిగితెలుసుకున్నారు.తాగునీటి సమస్య పరిష్కారం చేస్తామన్నారు.సామాజిక పింఛన్లు, రైతు భరోసా పై ఆరాతీశారు.అనంతరం మజ్జివలస ఎంపిపి పాఠశాలలో జరిగిన నాడు నేడు పనులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గార్డెన్ అభివృద్ధి కి నిధులు మంజూరు చేస్తామన్నారు.మజ్జివలస గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో రూ.42 లక్షల వ్యయంతో చేపట్టిన పనులు తనిఖీ చేశారు. తాగునీటి సదుపాయాలు,తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఎస్ ఈ శ్రీనివాస్,డి.డిజి.విజయకుమార్, డి ఈ సింహాచలం, ఏఈ దేముళ్లు, ఎంఈఓఎం.సాంబశివరావు ,గిరిజన సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు ఎల్.రజని తదితరులు పాల్గొన్నారు.



# కార్పొరేట్లకు దోచిపెట్టడమే మోడీ లక్ష్యం




విశాఖపట్నం : ప్రజల సంపదను కార్పొరేట్లకు దోచిపెట్టడమే మోడీ ధ్యేయమని ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ఓబులేసు విమర్శించారు. విశాఖ అఖిల పక్ష కార్మిక, ప్రజా సంఘాల స్టీల్ ప్లాంట్, ప్రభుత్వరంగ సంస్థల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో జివియంసి గాంధీ విగ్రహం వద్ద 16వ రోజు రిలే నిరాహార దీక్షలను ఆయన ప్రారంభిస్తూ ప్రసంగించారు. సంఘటిత కార్మిక వర్గాన్ని ధ్వంసం చేయడానికి స్టీల్ ప్లాంటు, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణకు మోడీ ప్రభుత్వం పూనుకుందన్నారు. ప్రజల సంపదను, భూములను కార్పొరేట్లకు దోచిపెట్టడమే లక్ష్యంగా బిజేపి పాలన సాగుతుందన్నారు. కార్మిక వర్గం త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్స్ మార్చి యజమానుల దోపిడీకి ఎట్టి ఆటంకాలు లేకుండా చేస్తోందని విమర్శించారు. ఈ దేశ వ్యవసాయరంగాన్ని కార్పొరేట్ల చేతుల్లో పెట్టేందుకే 3నల్ల వ్యవసాయ చట్టాలను తీసుకు వచ్చిందని, వీటికి వ్యతిరేకంగా జరుగుతున్న రైతు ఉద్యమాన్ని సహితం అనేక కుట్రలు ద్వారా దెబ్బతీయ చూస్తోందని కార్మిక, రైతు సమైఖ్య పోరాటం ద్వారా మోడీ ప్రభుత్వ విధానాలకు పాతర వేయాలని పిలుపునిచ్చారు.

శనివారం దీక్షా శిబిరంలో నగరంలోని వివిధ దళిత సంఘాలు నాయకులు సంఘాల సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమానికి డిహెచ్ఎస్ నాయకులు ప్రభాకర్ అధ్యక్షత వహించారు.

కార్యక్రమంలో కెవిపిఎస్, డిహెచ్ఎస్, ఎఐడిఆర్ఎఫ్, విరసం, బీంసేన్, రెల్లిసంఘం, బీం ఆర్మీ, దళిత బడుగు జనసేన, అంబేద్కర్ రాజకీయ చైతన్య వేదిక, అంబేద్కర్ మెమోరియల్ సోసైటీ, రైల్వే యూనియన్, దళిత విద్యార్థి సంఘం, దళిత ఉద్యోగుల సంఘం, మాల మహానాడు, ఎంఆర్పిఎస్, ఎస్సీ, ఎసి న్యాయవాదుల సంఘం నాయకులు ఆర్పి రాజు, చింతాక సూర్య, బి. కళ్యాణరావు, ఆర్. వెంకటరావు, వెంగళరావు, ఎం. చిన్నారావు, కె. వెంకటరావు, కెఎస్ చలం, ఇ.గురుమూర్తి, సూరప్పడు, ప్రొ? అర్జునరావు, ప్రొ. రాజు, రవిసిద్ధార్థ తదితరులు ప్రసంగిస్తూ ప్రభుత్వరంగ సంస్థలను కాపాడుకోవడం ద్వారా భారత రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. మను ధర్మం ప్రవచించిన చతుర్వర్ణ సిద్ధాంతంలో దళితులను అణగ ద్రొక్కాలని బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుయుక్తులను త్రిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో జెఎసి చైర్మన్ ఎం. జగ్గునాయుడు, వైస్ చైర్మన్ పదాల రమణ, నాయకులు జి. బోసుబాబు, ఆరికెఎస్పి కుమార్, ఎస్ కె, రహమాన్, జి, అప్పలరాజు తదితరులు ప్రసంగించారు.

## వైభవంగా శ్రీ చోడమాంభిక మెరుపులు

### ఆలయ చైర్మన్ పితాని చిరంజీవి



అచ్యుతాపురం : కోరిన కోర్కెలు తీర్చే శ్రీ చోడమాంబిక అమ్మవారి మెరుపులు గ్రామస్తులు , పెద్దలు సహకారంతో వైభవంగా జరుగుతుందని ఆలయ చైర్మన్ పితాని చిరంజీవి తెలిపారు. మండల కేంద్రమైన అచ్యుతాపురంనకు కూతవేటు దూరం లో చోడపల్లి గ్రామంలో వెలసియున్న శ్రీ చోడ మాంబిక అమ్మ వారి మెరుపులు (పుట్టుక) రేపు సోమవారం అంగ రంగ వైభవంగా జరుగుతుందన్నారు. ఈ మెరుపులు జాతరకు మండల నలుమూలలు నుంచే కాకుండా, ఇతర మండలాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారన్నారు. ఈ నెల 27 తేదిన (మంగళవారం)అమ్మవారి పండుగ జరుగుతుందన్నారు.



ఆలయ చైర్మన్ పితాని చిరంజీవి

## డయల్ యువర్ మేయర్ కార్యక్రమమునకు శ్రీకారం



విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తేది.19.04.2021న సోమవారం ఉదయం 10.00 గంటల నుండి 11.00 గంటల వరకు డయల్ యువర్ మేయర్ కార్యక్రమమును, ఇ-స్పందన మరియు స్పందన కార్యక్రమమును 11.00 గంటల నుండి 12.00 గంటల వరకు నిర్వహిస్తారని నగర ప్రజలకు పత్రికా ప్రకటన ద్వారా కమిషనర్ తెలిపారు.

## అంగన్వాడీ మండల స్థాయి అభివృద్ధి కమిటీ సమావేశం

### ముఖ్య అతిథిలుగా హౌసింగ్, అర్‌డబ్లూయస్ ఎఇలు




పరవాడ : మండల కేంద్రమైన పరవాడలో గల మండలపరిషత్ కార్యలయంలో శనివారము నాడు సబ్బవరం సిడీపిఒ కె.ఎల్ అర్ .కె. కుమారి అద్యక్షతన అంగన్వాడీ నాడు-నేడు మండల స్థాయి అభివృద్ధికమిటిలుకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హౌసింగ్ ఎఇ యం.యస్ .యస్ .ఎన్ రెడ్డి, అర్ డబ్లూయస్ ఎఇ షణ్ముఖ హజరైన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లడుతూ సిహెచ్ గొర్లివానిపాలెం,గొల్లపేట, జివి ఎమ్ సి పరిధిలో గల గంగీరెడ్డి కొలనీ, మంత్రిపాలెంలో నూతన అంగన్వాడీ భవన నిర్మాణాలకు నిదులు మంజూరుఅయ్యాయి అని తెలిపారు. పరవాడ2, కలపాక, బొడ్డపువానిపాలెం, కన్నూరు, పొన్నూరు అగ్రహరము, హస్తనాపురం, బొట్టవానిపాలెం తథితర గ్రామాల్లో గల పాత అంగన్వాడీభవనాల మరమ్మత్తులు కోసము నిదులు మంజూరుఅయ్యాయి అని తెలిపారు. భవననిర్మాణ తల్లుల కమిటిలో ఎడుగురు సభ్యులు ఉంటారు అని తెలియజేశారు. ఈ భవన నిర్మాణాలు నాణ్యత ఉండేలా నిధులు దుర్వినియోగం, వస్తు ధరలసేకరణ, నిధుల నిర్వహణ పర్యవేక్షణలో ప్రజాబాగస్వామ్య కమిటీలు ద్వారా ఖచ్చితంగా జరిగితుంది అని తెలియపరిచారు.

ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపర్ డెంట్ కామేశ్వరరావు, సూపర్ వేజర్లు మీరా, సరోజిని, పుష్ప, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడలో జీవీ మాల్ ను ప్రారంభించిన మంత్రి కొడాలి నాని



గుడివాడ : గుడివాడ పట్టణం పోస్టాఫీస్ రోడ్డులో నూతనంగా నెలకొల్పిన జీవీమాల్ షాప్ అండ్ సెలబ్రేట్ షోరూంను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ తో కలిసి రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని ) శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొడాలి నాని ఫస్ట్ ఫ్లోర్ లో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ముందుగా వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ మంత్రి కొడాలి నానికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. జీవీ మాల్ లో వస్త్ర శ్రేణిని మంత్రులు కొడాలి నాని, వెల్లంపల్లి శ్రీనివాస్ లు పరిశీలించారు. జీవీ మాల్ విశిష్టతలు, ప్రత్యేకతలను సంస్థ ఎండీ గుర్రం ఉమామహేశ్వరరావు మంత్రులకు వివరించారు. కాగా జీవీమాల్ లో పనిచేస్తున్న సిబ్బందిని మంత్రి కొడాలి నాని కలిసి వారితో కొద్ది సేపు మాట్లాడారు. అనంతరం మంత్రులు కొడాలి నాని, వెల్లంపల్లి శ్రీనివాస్ లు దుస్తుల విక్రయాలను ప్రారంభించారు. తొలి కొనుగోలుదారులకు వస్త్రాలను అందజేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జాతిరత్నాలు ఫేం హీరోయిన్ ఫరియా విచ్చేసి జీవీమాల్ ఖాతా దారులు, అభిమానులను కలుసుకున్నారు. వేదికపై మాట్లాడుతూ ఫరియా అందరినీ ఉత్సాహపర్చారు. అనంతరం మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ గుడివాడ పట్టణంలో ప్రతిష్టాత్మక సంస్థ జీవీమాల్ షాప్ అండ్ సెలబ్రేట్ ను నెలకొల్పడం అభినందనీయమని అన్నారు. జీవీమాల్ గ్రౌండ్ ఫ్లోర్ లో ఫ్యాన్సీ శారీస్, హ్యాండ్ లూమ్, ఫస్ట్ ఫ్లోర్ లో పట్టు శారీస్, కిడ్స్ వేర్, జస్ట్ బోర్న్ వేర్, సెకండ్ ఫ్లోర్ లో లేడీస్ వేర్, వన్ గ్రామ్ జ్యూయలరీ, థర్డ్ ఫ్లోర్ లో మెన్స్వేర్, ఎత్నిక్ వేర్, సూటింగ్స్, షర్టింగ్స్ ను ఏర్పాటు చేశారన్నారు. ప్రతి కుటుంబానికి అవసరమైన అన్నిరకాల దుస్తులను అందుబాటులో ఉంచారన్నారు. జీవీ మాల్ ను గుడివాడ పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు ఆదరించాలని మంత్రి కొడాలి నాని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ జీవీమాల్ సంస్థ నాణ్యమైన ఉత్పత్తులను గుడివాడ ప్రాంత ప్రజలకు విక్రయిస్తూ అందరి ఆదరాభిమానాలను పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అడపా బాబ్జి, వైసీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు మండలి హనుమంతరావు, పాలడుగు రాంప్రసాద్, వ్యాపారవేత్త మాటూరి రంగనాథ్, ఏపీ ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ చీఫ్ అడ్వైజర్ కేబీజీ తిలక్, ప్రముఖులు తుంపూడి నాగవెంకట సాంబశివరావు, ఘంటసాల సంపత్ కుమార్, ఘంటసాల రవికుమార్, పర్వతనేని కృష్ణప్రసాద్, యెండూరి కిషోర్, మానికొండ రామకృష్ణ, వీ నాగధర్ తదితరులు పాల్గొన్నారు.




# సీఓపిడి తో జాగ్రత

## ఆస్థమా, అలర్జీ, బ్రాంకైటిస్

మనం ప్రతి రోజు తినే ఆహారం, తాగేనీరు కాదు పీల్చే గాలి కూడా పరిశ్రుభంగా ఉండాలి. లేకపోతే ఊపిరితిత్తులు దెబ్బతిని అది క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మోనరి డిసీజ్(సీఓపిడి), ఆస్థమా, అలర్జీ, బ్రారెకైటిస్ వంటి వ్యాధులకు దారితీయవచ్చు. సీఓపిడి ఇది హఠాత్తుగా వచ్చేది కాదు. కొన్ని ఏళ్ళపాటు చాపకింద నీరులా వ్యాధి కొనసాగుతూ ఒక స్థాయికి వచ్చే సరికి మనిషిని కంగదీస్తుంది.

సఓపిడి బాదితుల్లో 70శాతం మంది సిగరెట్లు తాగేవారే కావడం గమనార్హం. ఇతరు లు వదిలే సిగరెట్ పొగవల్ల సీఓపిడి 130శాతం పెరుగుతోందని తేలింది. క్యాబేజీ, గోబిపువ్వు, బ్రకోలీ వంటి కూర గాయల్లో ఐసోదియోనయనేట్లు అధికంగా ఉంటారు. ఇవి పొగవల్ల ఊపిరితిత్తులు దెబ్బతినకుండా అడ్డుకుంటారు

అప్పుడు చేయడానికి యేమి ఉండదు. దీనికి ప్రధాన కారణం ధూమపానమే. సిగరెట్ తాగినా, చుట్టతాగినా, బీడీలు ఇవన్నీ సీఓపిడి వ్యాధిని కలిగించేవే. ఇది పురుషుల్లోనే కాదు స్త్రీలలో కూడా కనిపిస్తుంది. స్త్రీలలో పంజాబ్, కాశ్మీర్ వంటి చలి ప్రదేశాలలో కనిపిస్తోంది. ఆస్తమా కూడా ఊపిరితిత్తుల సంబంధ వ్యాధే కాని ఇది ఆయా సీజన్లలో వస్తుంది, పోతుంది. సీఓపిడి అలా కాదు వచ్చిందంటే పోదు. పైగా క్రమేపి ముదురుతూ ఉంటుంది. దీని వల్ల ఆయాసంతో పాటు జ్వరం, కళ్ళి సమస్యలు ఉంటాయి. కొందరు ఎంత తిన్నా బరువు తగ్గుతుంటారు.

**లక్షణాలు.....** సీఓపిడి లక్షణాలు మొదట ఎక్కువగా దగ్గుతూ ఉండటం, ఒక్కోసారి దగ్గులో శ్లేష్మం కూడా రావచ్చు. కాస్త గట్టిగా పనిచేస్తే, త్వరగా నడిస్తే తగ్గినట్లు అనిపించవచ్చు.

ఇంకాస్త ముందిరితే శారీరక పనుల్లో కష్టం అనిపించడం, జలుబు, ఛాతి ఇన్‌ఫెక్షన్‌ల నుంచి ఆలస్యంగా కోలుకోవడం, విపరీతమైనప్పుడు మెట్లు ఎక్కలేని పరిస్థితి, గదిలో ఓ మూల నుంచి మరో మూలకు నడవలేని పరిస్థితి, చివరకు విశ్రాంతి తీసుకున్నా అలసిపోతుంటారు.

**కారణాలు.....** ఈ వ్యాధి ఎక్కువగా ధూమపానం చేసే వారిలో ఎక్కువ. పరోక్ష ధూమపానం వల్ల క్రానిక్ బ్రాంకైటిస్ లక్షణాలు కనిపిస్తాయి. వాతావరణ కాలుష్యం, వత్తులు (వడ్రంగులు, మైనింగ్‌లో పనిచేసేవారు, రోడ్లు శుభ్రంచేసేవారిలో) గ్రామీణ ప్రాంతాల్లో కట్టెల పొయ్యిలు వాడే స్త్రీలు, నగరాల్లో వాహనాల నుంచి వెలువడే కాలుష్యకారకాలు పీల్చడం కూడా రిస్కే. వీటితో పాటు కొంతమందిలో వంశపారంపర్యంగా కూడా సీఓపిడి రావచ్చు.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు......**

తేమకు దూరంగా ఉండటం. గ్యాస్ లీక్‌కావడం, కట్టెల పొయ్యి, మాడిపోయిన వేపుళ్ళ వంటివి ఇంట్లోని గాలిని కలుషితం చేస్తాయి. వీటి వల్ల సీఓపిడి వచ్చే అవకాశాలు మూడు రెట్లు ఎక్కువ. సీఓపిడి బాదితుల్లో 70శాతం

మంది సిగరెట్లు తాగేవారే కావడం గమనార్హం. ఇతరులు వదిలే సిగరెట్ పొగవల్ల సీఓపిడి 130శాతం పెరుగుతోందని తేలింది. క్యాబేజీ, గోబిపువ్వు, బ్రకోలీ వంటి కూరగాయల్లో ఐసోదియోనయనేట్లు అధికంగా ఉంటాయి. ఇవి పొగవల్ల ఊపిరితిత్తులు దెబ్బతినకుండా అడ్డుకుంటాయి. పట్టణాల్లో దుమ్ము, దూలి, నుసి పొగకు ఎక్స్‌పోజ్ కాకుండా చూసుకోవాలి. రద్దీ ప్రదేశాల్లో, రోడ్ల ప్రక్కన వ్యాయామం వంటివి చేయకుండా చూసుకోవాలి. వ్యాయామం సమయంలో ఊపిరితిత్తులు ఆక్సీజన్‌ను ఎక్కువగా గ్రహిస్తాయి. అధిక బరువు ఊపిరితిత్తు పనితీరు దెబ్బతీస్తుంది. బీఎంఐ 30కన్నా తక్కువ ఉన్నవారు బరువు తగ్గించుకోవాలి.

**స్మోకర్స్ కాఫ్** దీర్ఘకాలపు దగ్గుకు అతి ప్రధాన కారణం ధూమపానం. సిగరెట్లు తాగేవారిలో కనిపించే నుసిదగ్గు (స్మోకర్స్ కాఫ్) ఎంపైసిమా అనే ప్రమాదకరమైన సరిచేయలేని ఊపిరితిత్తుల వ్యాధికి సూచన. సిగరెట్ పొగకు పరోక్షంగా గురికావటం వల్ల కూడా ఊపిరితిత్తుల వ్యాధులు, దానిని అనుసరించి దగ్గా వచ్చే రిస్క్ ఉంటుంది.

# సీజన్‌లో వేదించే జలుబు



వర్షాకాలంలో బాగా వేధించే సమస్య జలుబు, దగ్గు. ఏ వయసువారైనా వీటి బారిన పడకతప్పదు. ముఖ్యంగా వీటి కారణంగా పిల్లలు చాలా ఇబ్బంది పడతారు.దాదాపు రెండు వందల వైరస్‌లు కారణం. ఇన్నింటిలో ఏ ఒక్క వైరస్ వల్ల అయినా జలుబు రావచ్చు. అందుకని జలుబుకు సరైన మందు కనిపెట్టలేకపోయారు. విసిగించే జలుబు వల్ల మేలే ఎక్కువ ఉంది. వైరస్ శరీరంలోకి వెళ్లాక మనలోని వ్యాధి నిరోధక శక్తి వల్ల దానితో పోరాడటానికి యాంటీబాడీస్ తయారవుతాయి. ఇవి వ్యాధిని ఎదుర్కోవడానికి కావలసిన శక్తిని ఇస్తాయి. అందుకని జలుబు గురించి దిగులు చెందాల్సిన అవసరం లేదు. సాధారణంగా పుట్టిన నెల రోజుల వయసు నుంచే పిల్లలకు జలుబు రావడం మొదలవుతుంటుంది. మందులు వాడినా వాడకపోయినా ఏడు రోజుల్లో తగ్గిపోయే జలుబుకు ఎన్నో ఇతర కారణాలు ఉన్నాయి...

ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి: జలుబు ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంది. పెద్దవాళ్లకు జలుబు ఉండి, పిల్లలకు దగ్గరగా లేదంటే వారి మీదనే దగ్గడం, తుమ్మడం చేస్తే వెంటనే అది పిల్లలకు వస్తుంది. వైరస్‌తో పాటు శుభ్రత లోపించడం దుమ్ము వల్ల కూడా జలుబు వస్తుంటుంది.

**ముక్కులో, గొంతులో** : ముక్కులో అడినాయిడ్స్, గొంతులో టాన్సిల్స్ ఇన్ఫెక్షన్ ఉన్నప్పుడు పిల్లలకు జలుబు ఎక్కువసార్లు వచ్చే అవకాశం ఉంది. అలాగే వీరిలో జలుబు తగ్గడానికి కూడా ఎక్కువ రోజులు పట్టవచ్చు. పెద్దలు ఎక్కడ పడితే అక్కడ ఉమ్మడం వల్ల, అందులో ఉండే వైరస్ ఎక్కడైనా వ్యాపిస్తుంది. ఇలాంటి చోట ఉండే పిల్లలను జలుబు ఎక్కువగా వేధిస్తుంది. ఉమ్మి ద్వారా టి.బి., స్వైన్‌ఫ్లూ వంటి దీర్ఘకాలిక జబ్బులు వచ్చే ప్రమాదమూ ఉంటుంది. తల్లిపాలు తాగని పిల్లల్లో తరచూ జలుబే కాదు ఏ ఇన్ఫెక్షన్ అయినా ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉంటాయి.

**ఎలాంటి నిబంధనలు లేవు** : జలుబుకి ఆహారం విషయంలో ఎలాంటి నిబంధనలు లేవు. అయితే ముక్కులు మూసుకుపోవడం వల్ల పిల్లలు సరిగా తినలేరు. అందుకని తక్కువ తక్కువ ఆహారాన్ని వీలె%నన్ని ఎక్కువసార్లు ఇస్తుండాలి. రెండు - మూడు గంటలకు ఓ సారి పాలిచ్చే తల్లులు పిల్లలకు జలుబు ఉన్నపుడు ఎక్కువ సార్లు ఇస్తుండాలి. పెద్దలు ఎక్కడ పడితే అక్కడ ఉమ్మడం వల్ల, అందులో ఉండే వైరస్ ఎక్కడైనా వ్యాపిస్తుంది. ఇలాంటి చోట ఉండే పిల్లలను జలుబు ఎక్కువగా వేధిస్తుంది. ఉమ్మి ద్వారా టి.బి., స్వైన్‌ఫ్లూ వంటి దీర్ఘకాలిక జబ్బులు వచ్చే ప్రమాదమూ ఉంటుంది. జలుబు తగ్గకపోగా పిల్లలు గాలి తీసుకునేటప్పుడు, వదిలేటప్పుడు పిల్లికూతలుగా వినిపిస్తుంటాయి. ఎన్నో కారణాల వల్ల వచ్చే ఈ సమస్య నియంత్రణకు బ్రాంకోడయలేటర్ మందులు, నెబులైజేషన్లు అవసరం పడతాయి.పిల్లల్లో సాధారణంగా రెండు నెలలకోసారి జలుబు వస్తూనే ఉంటుంది. ఎదుగుదలలో ఎలాంటి సమస్యలు లేనప్పుడు ఎక్కువ సార్లు జలుబు చేసినా భయపడాల్సిన అవసరం లేదు.

మందులు అక్కరలేదు: జలుబుకు ప్రత్యేకించి మందులు వాడాల్సి అవసరం లేదు. ముక్కులు మూసుకుపోయినప్పుడు మాత్రం సెలె%న్ డ్రాప్స్, జ్వరంగా ఉంటే పారాసిటమాల్ సిరప్ వైద్యుల సలహా మేరకు వాడాలి. జలుబు ఏడు రోజులకు కూడా తగ్గక ఇంకా కొనసాగుతూ ఉంటే నిర్లక్ష్యం చేయకూడదు. యాంటీబయాటిక్స్ వాడనవసరం లేదు. అయితే డాక్టర్ సలహా మేరకు ఇవ్వాల్సి ఉంటుంది. జలుబుకు ప్రత్యేకించి వ్యాక్సిన్లు ఏమీ లేవు. అయితే పిల్లల్లో వ్యాధినిరోధక శక్తి పెరగడానికి, ఇతర వ్యాధులు రాకుండా ఉండటానికి సమయానుకూలంగా వ్యాక్సిన్లు ఇప్పించడం నిర్లక్ష్యం చేయకూడదు.

**వంటింటి చిట్కాలు:** వెల్లుల్లిని బాగా నలగొట్టి గంటకొకసారి బాగా వాసన పీలుస్తూ, అప్పుడప్పుడు కొన్ని వెల్లుల్లి రెబ్బలు నమిలి మింగాలి. ఇలా చేస్తూ ఉంటే కూడా జలుబు తగ్గుతుంది. ఒక టేబుల్ స్పూన్ తేనెలో హాఫ్ టేబుల్ స్పూన్ దాల్చిన చెక్క పొడిని కలిపి పడుకునేటప్పుడు తాగితే జలుబు ,దగ్గు నుంచి కొంతవరకు ఉపశమనం పొందవచ్చు.

2 లేదా 3 తులసి ఆకులను వాటర్ తో కలిపి చిన్న మంటపై కొంత సేపు ఉడక బెట్టి.. నీళ్లు చల్లారాక పుక్కిలిస్తే గొంతు నొప్పి నుంచి ఉపశమనం పొందవచ్చు.. తులసి, మిరియాలతో చేసే కషాయం జలుబు సమస్యను అదుపులో ఉంచుతుంది.

జలుబు, ముక్కుదిబ్బడ ఎక్కువగా ఉన్నప్పుడు కొద్దిగా యూకలిప్టస్ ఆయిల్‌ను చేతి రుమాలుపై వేసి వాసన పీలుస్తూ ఉంటే ముక్కుదిబ్బడ తగ్గుతుంది.

# రింగురింగుల జుట్టుతో జాగ్రత్తసుమా!



రింగు రింగుల జుట్టు సాధారణంగా ఉండే జుట్టుకంటే పెళుసుగా ఉండటమేగాకుండా, పొటిపొడిగా ఉంటుంది. కాబట్టి రింగుల జుట్టు ఉన్నవారు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాల్సి ఉంటుంది. రింగుల జట్టు ఉన్న వారు షాంపూతో వారానికి ఒక సారైనా తప్పకుండా తలస్నానం చేయాలి. దానివల్ల తలలో చర్మం, వెంట్రుకలు జిడ్డులేకుండా ఉంటాయి. తలస్నానానికి మాయిశ్చరైజింగ్ షాంపూ అయితే మరీ మంచిది. ఇది జుట్టు పొడిపొడిగా ఉంచేందుకు సహకరిస్తుంది. వారంలో వీలనైనన్ని సార్లు షాంపూతో తలస్నానంచేస్తే రింగుల జుట్టు జిడ్డులేకుండా ఆరోగ్యంగా ఉంటుంది. అయితే స్నానం చేసిన తరువాత రింగుల జుట్టును సహజంగానే గాలికి ఆరనివ్వాలి. అలాకాకుండా డ్రయ్యర్‌నుగనుక వాడితే జుట్టు విరిగిపోయే ప్రమాదం ఉంటుంది. అసలే రింగు రింగులుగా ఉన్న జుట్టు మరింతగా రింగులు తిరగకుండా ఉండేందుకు యాంటిప్రిజ్ సిరమ్‌ను ఉపయోగించటం ఉత్తమం. ఈ సిరమ్‌ను జుట్టు కుదుళ్లనుంచీ రాస్తే సరిపోతుంది.

## నల్లగా ఉన్నారని బాధపడుతున్నారా...?

మహిళలు నల్లగా ఉన్నారని బాధపడుతున్నారా.. అయితే ఇక మీరు బాధపడాల్సిన పనిలేదు. నల్లగా ఉన్నవాఉ మీగడలో పసుపు కలుపుకుని ప్రతిరోజూ చర్మానికి రాసుకుంటే మెరిసే ఛాయను పొం దుతారని బ్యూటీషియన్లు అంటు న్నారు. మీగడలో పసుపు కలిపి ప్రతిరోజూ చర్మానికి రాసుకుని పది నిమిషాల తర్వాత మెత్తగా, నెమ్మ దిగా అక్కడక్కడ మసాజ్ చేస్తే రంగులో తేడా గమనించవచ్చు. నిమ్మ, తులిస ఆకుల రసం సమ పాళ్లలోకలిపి రోజుకు రెండుసార్లు ముఖానికి పట్టించాలి. 20 నిమి షాల తర్వాత చల్లటి నీటితో ముఖం కడుక్కోవాలి. అలాగే బంగాళాదుం పల రసం తీసిముఖానికి రాసుకుని 20 నిమిషాల తర్వాత చల్లని నీటితోకడిగేయాలి.

# మాతృత్వపు మధురిమ ఆస్వాదించండి



గర్భధారణ సమయంలో శరీరంలో అనేక మార్పులు చోటు చేసు కోవడం చాలా సర్వసాధరణం. ఈ మార్పులు ప్రతి మహిళ శరీరంలోనూ ఏర్పడుతాయి. గర్భధారణ సమయంలో మహిళలకు సాధారణ జీవితాన్ని గడపాలని సూచిస్తుంటారు. అయితే గర్భధారణ సమయంలో ప్రమాదకర కార్యకలాపాలు కొన్ని ఉన్నాయి. కాబట్టి గర్భధారణ సమయంలో ఎల్లప్పుడూ సురక్షితంగా ఉండటం ఉత్తమైన మార్గం. దాని తర్వాత అన్నీ.

ఎందుకంటే గర్భధారణ అనేది 9నెలలు మాత్రమే కాబట్టి ఆ 9నెలలు మహిళలకు చాలా విలువైన సమయంగా భావించాలి. గర్భధారణ సమయంలో ఎటువంటి కార్యకలాపాలు ప్రమాదకరమైనవో మీకు తెలిసుండకపోవచ్చు. కానీ మనకు తెలసిన కొన్ని కార్యకలాపాలు మాత్రం న్యూట్రీషియన్ ఫుడ్ అధికంగా తీసుకోవాలి. దూరప్రయాణాలు చేయకూడదు. దగ్గర ప్రయాణాలె%నా తగు జాగ్రత్తలు తీసుకోవాలి మరియు అధిక బరువులు మోయకూడదు మొదలగునవి. కాబట్టీ మీ గర్భధారణ సమయంలో సురక్షితంగా ఉండటానికి చాలా చాలా లౌకిక విషయాలను తెలుసుకోవల్సిన అవసరం ఉంది. ఉదా: మీకు రాక్ బ్యాండ్ యొక్క సంగీతానికి హాజరు కావడం అనేది గర్భధారణ సమయంలో ప్రమాదకర కార్యకలాపంగా చెప్పవచ్చు. గర్భధారణ సమయంలో అధికంగా వ్యాయామం చేయడంతో హార్ట్ బీట్ పెరుగుతుంది మరియు ఇతర ఆరోగ్య సమస్యలు కూడా పెంచుతుంది. గర్భధారణ సమయంలో ఉదర భాగంలో వ్యాక్సింగ్ చేయించుకోవడం కూడా మంచిది కాదు. ఇటువంటి కొన్ని చిన్న విషయాలు మీ గర్భధారణ సమయంలో సురక్షితమా కాదా అని గుర్తించేందుకు మరికొన్ని మీకోసం బోల్డ్ స్కై అందిస్తుంది. ఈ రిస్కీ యాక్టివిటీస్ కు గర్భాధారణ సమ యంలో దూరంగా ఉండీ ఆరోగ్యాన్ని సురక్షితం చేసు కోండి...

**ఫర్నీచర్‌ను మార్చకూడదు** సాధారణంగా ఇంట్లో వస్తువులు ఫర్నీచ ర్‌ను ఇక్కడి అక్కడ.. అక్కడవి ఇక్కడ మార్చుతుంటారు. అయితే మీ గర్భ ధారణ మొదటి సెమి స్టర్ (మొదటి మూడు నెలల్లో) ఇటువంటి రీస్కీ యాక్టివిటీస్ ను నివారించడం చాలా క్షేమం. ఇది మీ మీద ఒత్తిడిని పెంచుతుంది.

**పిల్లలను మోయడం** మీ రెండవ ప్రెగ్నెన్సీ కంటే ముందు మీకు పిల్లలను చూసుకోవల్సిన బాధ్యత ఉంటుంది కాబట్టి, వారు 5కేజీల బరువు కంటే ఎక్కువగా ఉన్నప్పుడు అతనిని/ఆమెను ఎత్తుకోవడం నివారించడం. లేదంటే మీ వెన్నుకు ఒత్తిడి కలిగించవచ్చు.

**స్కేటింగ్** వ్యాయామంలో చాలా మంది రోలర్ స్కేటింగ్‌ను ఉపయోగిస్తారు. అయితే మహిళలు గర్భధరించి నప్పుడు, ఈ రోలర్ స్కేటింగ్ వ్యాయామాన్ని మాను కోండి. రోలర్ స్కేటింగ్ చేయడానికి మంచి బ్యాలెన్సింగ్ ఉండాలి.

**స్టీమ్ బాత్** గర్భధారణ సమయంలో స్టీమ్ బాత్ చేయడం అనేది చెడు ఆలోచన. ఎప్పుడైతే మీ శరీరం వేడి పొందుతుందో, అప్పుడు మీ చర్మని బ్లెడ్ సెల్స్ రీడైరెక్ట్ గావింపబడి మీ చర్మాన్ని చల్లబరుస్తుంది. అలా చేయడం వల్ల కడుపులో పెరగుతున్న శిశువుకు అదనపు రక్తప్రవాహం కోల్పోతుంది.


# కుడుములు తయారు చేయండిలా!



**కావాల్సిన పదార్థాలు:** రవ్వలా కొట్టిన బియ్యపు పిండి - రెండు కప్పులు, శనగపప్పు - అర కప్పు, నెయ్యి - ఒక స్పూన్, ఉప్పు, నీళ్లు - తగినంత.

**తయారుచేయు విధానం:** ముందుగా రాత్రిపూటే బియ్యం నానబెట్టుకొని తెల్లారాక మిక్సీలో రవ్వలా వేసు కోవాలి. అలాగే శెనగలను 15 నిమిషాలపాటు నానబెట్టు కోవాలి. తర్వాత స్టౌ మీద మందపాటి గిన్నె పెట్టి వేడ య్యాక, అందులో స్పూన్ నెయ్యి వేసి శనగపప్పును వేసి కొద్దిగా వేగనివ్వాలి. శనగపప్పు వేగాక వెంటనే నీళ్లు పోసి మరగనివ్వాలి. అందులో తగిన ఉప్పు వేసి, ఆ తర్వాత బియ్యపు పిండిని వేసి ఉండలు లేకుండా కలియబెట్టు కోవాలి. వెంటనే మూతపెట్టి 4-5 నిమిషాలు ఉక్కిరిప ట్టాలి. నీరంతా పిండి పీల్చేసుకున్నాక స్టౌ మీద నుంచి దించేసుకోవాలి. ఆ పిండితో నచ్చిన సైజులో ఉండలు చేసుకోవాలి. వీటిని ఇడ్లీ ప్లేట్లలో పెట్టి 25 నిమిషాలు ఆవిరిపై ఉడకనివ్వాలి. అంతే కుడుములు రెడీ.

# స్వీట్ కార్న్ రైస్



మొక్కజొన్న గింజలు ఒక మంచి బలమైన ఆహార పదార్థము. దీని గింజలను పచ్చిగా గాని, కాల్చుకొని లేదా ఉడకబెట్టుకొని తింటారు. మొక్కజొన్న గింజలనుండి పేలాలు 'పాప్ కార్న్', 'కార్న్ ఫ్లేక్స్' తయారుచేస్తారు. లేత 'బేబీకార్న్' జొన్న కంకులు కూరగా వండుకుంటారు. మొక్కజొన్న పిండితో రొట్టెలు చేసుకుంటారు. కొంచెం వెరైటీగా వెజిటేబుల్స్ చేర్చి పాప్‌కార్న్ రైస్ రుచి చూడండి. పిల్లలకు, పెద్దలకు ఇష్టమైన స్వీట్ కార్న రైస్ టేస్టీ మరియు ఆరోగ్యం కూడా.

**కావలసిన పదార్థాలు:** మొక్కజొన్న గింజలు - 2 కప్పులు, క్యారెట్ - పావు కప్పు (చిన్న ముక్కలుగా కట్‌చేసుకోవాలి), పచ్చిబఠాణి- అర కప్పు, ఉల్లిపాయ- 1 (చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి), అల్లం వెల్లుల్లి పేస్ట్ - 2 టేబుల్ స్పూన్లు, పచ్చిమిర్చి - 4-6, నూనె - వేయించడానికి సరిపడా, జీల కర్ర - 1 టేబుల్ స్పూన్, పంచదార - 1 టేబుల్ స్పూన్, ఉప్పు - రుచికి తగినంత, భాస్మతి బియ్యం: 3 కప్పులు (ఉడికించిన అన్నం). జీడిపప్పు- 3 టేబుల్ స్పూన్లు, కిస్‌మిస్ - 2 టేబుల్ స్పూన్లు, కొబ్బరిపాలు - 3 కప్పులు.

**తయారుచేయు విధానం:** - బియ్యం కడిగి కొబ్బరి పాలలో అరగంట నానబెట్టిలి. తర్వాత కొబ్బరి పాలతో సహా బియ్యం వేసి అవసరమనుకుంటే కొద్దిగా నీళ్లు కలిపి మూతపెట్టి పది నిమిషాలు ఉడకనివ్వాలి. ఇప్పుడు మూతతీసి ఉప్పు వేసి కలిపి, అన్నం ఉడికేంతవరకు ఉంచి స్టౌ కట్టేయాలి.

- తర్వాత పాన్‌లో నూనె వేసి వేడయ్యాక అందులో జీలకర్ర వేసి చిటపటలాడాక, అందులో ఉల్లిపాయ ముక్కలు వేసి వేయించాలి.

- తర్వాత అందులో పంచదార వేసి కరగనివ్వాలి. తర్వాత అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి రెండు నిమిషాల పాటు తక్కువ మంటలో వేయించుకోవాలి.

- తర్వాత పచ్చిమిర్చి, క్యారెట్, పచ్చిబఠాణీ, స్వీట్ కార్న్ (మొక్కజొన్న గింజలు) ఒక దాని తర్వాత ఒకటి వేసి బాగా వేయించి కొద్దిసేపు మూతపెట్టి, ఆవిరి మీద ఉడికించుకోవాలి.

- తర్వాత మూత తీసి వెజిటేబుల్స్ ఉడికాయో లేదా చూసుకొని తర్వాత ఉడికించిన అన్నం అందులో కలుపుకొని బాగా మిక్స్ చేయాలి.

- చివరగా వేయించుకొన్న జీడిపప్పు, కిస్‌మిస్‌ను గార్నిష్ చేసి వేడివేడిగా సర్వ్ చేయాలి.

# రెండవ జోన్ పరిధిలోని 7వ వార్డులో కమిషనర్ పర్యటన





విశాఖపట్నం : జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన శనివారం, రెండవ జోన్ పరిధిలోని 7వ వార్డు లో గల దుర్గా నగర్, ఖార్ వేళ నగర్ ప్రాంతాలలో, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోషియేషన్ ప్రతినిధులతో కలసి పర్యటించారు. కోలనీలో అమలవుతున్న గృహాలనుండి తడి-పొడి చెత్త సేకరణ గూర్చి అర్.డబ్ల్యూ.ఎ. ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. కొన్ని ప్రాంతాలలో గృహ యజమానులు చెత్తను వేరు చేసి ఇవ్వక పోవడం గమనించి, ఈ విధానం మారాలని, గృహ యజమానులు, చెత్తను వేరు చేసి, పారిశుధ్య కార్మికునికి అందించాలని, ఇటువంటి కోలనీలో శతశాతం చెత్తను వేరు చేసి కార్మికునికి అందిస్తేనే రాబోయే కాలంలో అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని కమిషనర్ అర్.డబ్ల్యూ.ఎ. ప్రతినిధులకు సూచించారు. ఖార్ వేళ నగర్ కోలనీలో ప్రజాభాగాస్వామ్యం చేత రూ.6.00లక్షల తో అభివృద్ధి చేసిన పార్కు పనులపై, కమిషనర్ సంతృప్తి వ్యక్తం చేసారు. ఇదే పద్ధతిలో దుర్గా నగర్లో ప్రతిపాదించిన పార్కును కూడా అభివృద్ధి చేయడానికి ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. అనంతరం, పట్టణ ప్రణాళికా విభాగపు ప్రతిపాదనలను క్షేత్ర స్థాయిలో కమిషనర్ తనిఖీ చేసారు.

ఈ పర్యటనలో రెండవ జోనల్ కమిషనర్ బి.రాము, పర్యవేక్షక ఇంజినీరు శ్యాంసన్, కార్యనిర్వాహక ఇంజినీర్లు చిరంజీవి, శంకరరావు, చీఫ్ మెటర్నరీ అఫిసరు, రెండవ జోన్ అసిస్టెంట్ సిటీ ప్లానర్, ఉప కార్యనిర్వాహక ఇంజినీర్, నీటి సరఫరా విభాగపు ఇంజినీరింగు అధికారులు, శానిటరీ ఇన్ స్పెక్టర్, వార్డు శానిటరీ కార్యదర్శులు, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోషియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని మన్న సముద్రం గ్రామంలో తమ ఓటు హక్కు వినియోగించుకున్న వైకాపా ఎంపీ అభ్యర్థి మద్దల గురుమూర్తి కుటుంబ సభ్యులు

# పట్టణవాసుల చెంతకు అరుకు కాఫీ

**- జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ వంజంగి కాంతమ్మ**



విశాఖసిటీ : ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఆరుకు అరోమా కాఫీని రాష్ట్రము లోని పట్టణప్రాంత ప్రజలందరికి అందుబాటులోకి తీసుకురావ డానికి ప్రత్యేక విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు మాజీ జెడ్ పి చైర్పర్సన్, సంస్థ చైర్మన్ వంజంగి కాంతమ్మ తెలిపారు.ఈ సందర్బంగా విజేఫ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం సంస్థ బ్రోచర్ విడుదల ఆమె ఆవిష్కరించారు.

అనంతరం ఆమె మాట్లాడుతూ నాణ్యమైన రుచికరమైన సహజసిద్ధమైన కాఫీ మన రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యి ఇతర ప్రాంతాలకు ఎగుమతౌతుందని, పట్టణ ప్రాంతాలవారు కూడా దీని వినియోగానికి ఆసక్తిని కనబరుస్తున్న నేపథ్యంలో కొంతమంది గిరిజనేతర గిరిజన యువతకు ఉపాధి కల్పిస్తూ ఈ ఆరుకు అరోమా కాఫీని పట్టణ ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చామన్నారు.

సంస్థప్రతి నిధి ఎల్. శ్రీనివాస్ మాట్లాడుతూ పాడేరు పరిసర ప్రాంతాలలో అత్యధికంగా కాఫీ సాగులో ఉందన్నారు కాఫీ రైతుల అభివృద్ధి కోసం ఈ అరోమా ముఖ్య భూమిక పోషిస్తుంద న్నారు.

కాఫీ రైతు అప్పలమ్మ మాట్లాడుతూ తమ కాఫీ సాగు ప్రగతిని గుర్తిస్తూ జాతీయ స్థాయిలో పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం అందజేసిందని పేర్కొన్నారు. కార్యక్రమం లో ఏపీ బిజినెస్ హెడ్ నాగేంద్ర, వంజంగి బాలకృష్ణ తదితరులు

# ప్రశాంతంగా తిరుపతి ఉపఎన్నిక పోలింగ్

తిరుపతి: తిరుపతి పార్లమెంటరీ నియోజకవర్గంలో ప్రశాంతంగా పోలింగ్ జరుగుతుందని ఏపీ డీజీపీ గౌతమ్ సవాంగ్ తెలిపారు. శనివారం డీజీపీ మీడియాతో మాట్లాడుతూ.. తిరుపతి ఎన్నిక ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. రాష్ట్ర పోలీస్ బలగాలతో పాటు 69 ప్లటూన్ల కేంద్ర బలగాలతో భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు. ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని తెలిపారు. సరిహద్దుల్లో బయట వ్యక్తులు, వాహనాలు రాకుండా కఠిన చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు.

ఇప్పటికే సుమారు 250పైగా వాహనాలను తిప్పి పంపామన్నారు. ఉద్దేశపూర్వకంగా శాంతి భద్రతలకు భంగం కలిగిస్తారనే సమాచారంతో... అనుమానితులపై నిరంతర నిఘాను ఏర్పాటు చేశామని డీజీపీ సవాంగ్ తెలిపారు. 33,966 మందిని బైండోవర్ చేశామన్నారు. 76 లక్షల నగదు, 6884 లీటర్ల మద్యం సీజ్, 94 వాహనాలు జప్తు చేసినట్లు డీజీపీ సవాంగ్ పేర్కొన్నారు.



# సనపల కు గౌరవ డాక్టరేట్



విశాఖపట్నం : ఆంధ్ర ప్రదేశ్ కళింగ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ సనపల రవీంద్ర భరత్ రాజకీయాలు తో పాటు అనేక సామాజిక కార్యక్రమాలు తో సమాజానికి సేవ చేస్తూ రాణిస్తున్న సంగతి అందరికి తెలిసిందే గతంలో ఓ స్థానిక దినపత్రికలో సామాజిక సేవలో దశాబ్దం అనే శీర్షిక ప్రచురించింది అందుకు కారణంగా అమెరికాకు చెందిన డే స్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ వారు విశాఖపట్నం లో జరిగిన డిగ్రీ ప్రధానోత్సవ కార్యక్రమంలో గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రవీంద్ర భరత్ మాట్లాడుతూ మధ్య తరగతి కుటుంబం నుండి వచ్చిన తనకి డాక్టరేట్ లభించడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు.

ఏటువంటి లాభాపేక్ష లేకుండా చేసిన సేవా కార్యక్రమాలు ద్వారా ఈ అరుదైన గౌరవం దక్కింది అని అన్నారు.

ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ డైరెక్టర్ డానియల్ కార్తికేయన్, హెచ్ ఎస్ సి ఎ ఫౌండర్ ఆనంద్, ఇండో ఆస్ట్రేలియా అధ్యక్షులు రాజు , డిగ్రీ పొందిన విద్యార్థులు పాల్గొన్నారు



# నేడే శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మవారి మారు వారం

భీమునిపట్నం : భీమిలి గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మవారి మారువారం మహోత్సవం ఈ రోజు నిర్వహిస్తామని ఆలయ పూజారి చౌదరి సత్య రాజ్ తెలిపారు. ఉదయం అమ్మవారికి కుంకుమ పూజ నిర్వహిస్తారు. సాయత్రం ఉత్సవ కమిటి ఆద్వర్యంలో సంస్కృతిక కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.

# నిస్వార్థ సేవలందిస్తున్న వాలంటీర్లకు వందనం..

**- సంక్షేమ ఫలాలను ఇంటి గడప వద్దకే అందిస్తున్న వాలంటీర్లకు అభివందనం..**

**- ప్రాణాలను సైతం లెక్కచేయక వాలంటీర్లు చేసిన కోవిడ్ సేవలు విలువ కట్టలేనివి....**

**- రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు**



నర్సీపట్నం : వాలంటీర్ల వ్యవస్థ ద్వారా రాష్ట్రానికి దేశంలోనే మంచి గుర్తింపు వచ్చిందని నిస్వార్ధ సేవలను అందిస్తున్న వాలంటీర్లు అందరికీ తన ప్రత్యేక అభినందనలు అనీ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో నర్సీపట్నం నియోజకవర్గం నర్సీపట్నం, నాతవరం, గొలుగొండ , మాకవరపాలెం మండలాలకు చెందిన గ్రామ /వార్డు వాలంటీర్ లకు ఉగాది విశిష్ట పురస్కారాలను అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన వాలంటీర్ వ్యవస్థ దేశవ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని ,అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు చేరే విధంగా వాలంటీర్లు నిస్వార్థంగా సేవలను అందిస్తున్నారన్నారు. వీరు చేస్తున్న సేవలను గుర్తించి రాష్ట్రప్రభుత్వం సేవా వజ్ర,సేవా రత్న సేవా మిత్ర పురస్కారాలను ,నగదు, అవార్డుల బహుమతుల ను అంద చేయడం జరుగుతుందన్నారు. గ్రామ స్థాయిలో ప్రజలు ఇబ్బందులు పడకుండా సమస్యలను గుర్తించి పై అధికారులకు తెలియజేయడం,అదేవిధంగా పింఛన్లను ఒకటో తేదీ తెల్లవారే లోపల అందజేస్తున్న ఘనత వీరిదే నన్నారు. లాక్ డౌన్ సమయంలో వాలంటీర్లు తమ ప్రాణాలను సైతం లెక్కచేయక 4 సార్లు ప్రజా సాధికార సర్వే చేశారని కొనియాడారు. ప్రజలకు సంక్షేమ పథకాలను చేరవేయడానికి వారధి లా పనిచేస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ వ్యాక్సినేషన్ చేయించుకోవలసి ఉందిగా మంత్రి విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ వి వినయ్ చంద్ మాట్లాడుతూ కీలక అంశం వాలంటీర్లు వ్యవస్థ అని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పదవీ బాధ్యత చేపట్టిన వెంటనే తీసుకున్న విప్లవాత్మక నిర్ణయం సచివాలయ, వాలంటీర్ వ్యవస్థ అని అన్నారు. సంక్షేమ పథకాలు అర్హులైన నిరుపేదలకు పారదర్శకంగా అందించేందుకు వాలంటీర్ వ్యవస్థ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. వాలంటీర్లు అవినీతికి తావు లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరిగే విధంగా సేవలను అందిస్తున్నారు అనీ, మునిసిపాలిటీలలో మురికివాడల్లో నివసిస్తున్న ప్రజలకు ఇబ్బంది లేకుండా వారి ఇంటి వద్దకే పథకాలను అందిస్తున్న ఘనత వాలంటీర్లదే అన్నారు. 2020 లాక్ డౌన్ సమయం లో ఇంటింటికి ఫీవర్ సర్వే ,నాలుగు సార్లు సర్వే చేసి వ్యాధిగ్రస్తులను గుర్తించడం ద్వారా కోవిడ్ నియంత్రణకు చాలా కృషి చేశారన్నారు. 45 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి వ్యాక్సినేషన్ కార్యక్రమం జరుగుతున్నదని గతవారం ఒకేరోజు 55 వేల మందికి వ్యాక్సినేషన్ వేయడం జరిగిందని, ఎవరూ ఎటువంటి అపోహలకు ,అనుమానాలకు లోనుకాకుండా ప్రతి ఒక్కరూ వ్యాక్సినేషన్ వేయించు కొనే విధంగా అవగాహన కల్పించాలన్నారు. రానున్న రోజుల్లో ఇదే స్ఫూర్తితో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ఇదే స్థాయిలో అవగాహన చేసుకొని అమలు చేయడానికి కీలక పాత్ర వహించాలన్నారు.

సబ్ కలెక్టర్ ఎన్ మౌర్య మాట్లాడుతూ గ్రామ వాలంటీర్ల వ్యవస్థ అక్టోబర్ 2, 2019 సంవత్సరం రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వ పథకాలను,సేవలను ప్రజలకు చేరువ చేయాలన్న ఉద్దేశంతో స్థాపించడం జరిగిందన్నారు .రెండు సంవత్సరాలుగా గ్రామ వాలంటీర్లు అనేక సేవలను అందిస్తున్నారన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పథకాల పై విస్తృత ప్రచారం అవగాహన కల్పించడం, ప్రతి నెల ఒకటవ తేదీన సామాజిక పింఛన్లను పంపిణీ చేయడం, అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారికి పథకాలను అందే విధంగా చూస్తున్నారన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు విస్తృత సేవలను అందించారన్నారు. కొవిడ్ కష్టకాలంలో ధైర్యంగా విధులను నిర్వహించి విశేష కృషి చేసి ప్రజారోగ్యం కాపాడారన్నారు. నర్సీపట్నం నియోజకవర్గం, మునిసిపాలిటీ కలిపి మొత్తం 1483 మంది వాలంటీర్లు ఉన్నారని వీరిలో 1165 మంది సేవా మిత్ర, 25 మంది సేవా రత్న, ,5 మంది సేవా వజ్ర అవార్డులకు అర్హులు అయ్యారని తెలిపారు పురస్కారాలు అందుకున్న వాలంటీర్లదరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు.



VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com